తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గద్దం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శుక్రవారం
3 మే 2024
సంపుటి : 01
సంచిక : 335
పేజీలు : 8
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## నేటిరాత్రికి తిరిగి కెసిఆర్ బస్సు యాత్ర

- రామగుండంలో రాత్రి 8గంటలకు రోడ్‌షో
- నేటినుంచి వరుసగా ప్రచార షెడ్యూల్

తరంగాలు-హైదరాబాద్,

బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ ఎన్నికల ప్రచారంపై ఎన్నికల సంఘం 48 గంటల పాటు నిషేధం విధించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో శుక్రవారం 8 గంటలకు ఈసీ విధించిన గడువు ముగియనున్న నేపథ్యంలో గులాబీ బాస్ బస్సు యాత్రను బీఆర్‌ఎస్ శ్రేణులు రీషెడ్యూల్ చేశాయి. ఈ నెల 3వ తేదీన శుక్రవారం సాయంత్రం 8 గంటల తర్వాత కేసీఆర్ బస్సు యాత్ర, రోడ్ షో ముందు ప్రకటించిన విధంగానే యథావిధిగా కొనసాగనుంది. శుక్రవారం సాయంత్రం 8 గంటల తర్వాత కేసీఆర్.. పెద్దపల్లి జిల్లా రామగుండంలో రోడ్ షో నిర్వహిస్తారు. అనంతరం అక్కడే బస చేయనున్నారు. శనివారం సాయంత్రం మంచిర్యాలలో రోడ్ షో, 5వ తేదీన సాయంత్రం జగిత్యాలలో రోడ్ షో -మిగతా 2 లో

# హరీష్ రావు రాజీనామా సిద్ధం చేసుకోవాల్సిందే




సిద్ధిపేటకు హరష్ రావు నుంచి విముక్తి

- మెదక్‌లో కాంగ్రెస్ జెండా ఎగరాలి
- పంద్రాగస్ట్ కల్లా 2 లక్షల రుణమాఫీ చేసి చూపుతా
- కలెక్టర్‌గా వెంకట్రామిరెడ్డి పేదల భూములు కొల్లగొట్టాడు
- సిద్దిపేట కార్నర్ మీటింగ్‌లో సిఎం రేవంత్ విమర్శలు

తరంగాలు-సిద్దిపేట,

ఆరునూరైనా మెదక్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరాలని సీఎం రేవంత్‌రెడ్డి ఓటర్లకు పిలుపునిచ్చారు. మెదక్ లోక్‌సభ స్థానంలో కాంగ్రెస్ గెలవబోతోందంటే దానికి కార్యకర్తలే కారణమన్నారు. ఎంపీ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా సిద్దిపేటలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. సిద్దిపేటను 45 ఏళ్ల నుంచి పాపాల భైరవుల్లా మామ, అల్లుడు (కేసీఆర్, హరీశ్‌రావు) పట్టిపీడిస్తున్నారని వ్యాఖ్యానించారు. వారి నుంచి ఈ ప్రాంతానికి విముక్తి కల్పించడానికే వచ్చానని చెప్పారు. మెదక్ లోక్‌సభ స్థానం నుంచి అప్పట్లో ప్రాతినిధ్యం వహించిన ఇందిరాగాంధీ ఎన్నో పరిశ్రమలు తీసుకొచ్చారని గుర్తు చేశారు. నెహ్రూ, ఇందిర వల్లే వేలాది పరిశ్రమలు ఈ ప్రాంతానికి వచ్చాయన్నారు. సిద్దిపేట గడ్డ మీద కాంగ్రెస్ జెండా ఎగరకపోతే శాశ్వతంగా బానిసత్వం వస్తుందని హెచ్చరించారు. వెంకట్రామిరెడ్డి వద్ద డబ్బులు ఎక్కువ ఉన్నాయనే మామ, అల్లుడు ఆయనకు టికెట్ ఇచ్చారని ఎద్దేవా చేశారు. కలెక్టర్‌గా పని చేసిన సమయంలో వెంకట్రామిరెడ్డి వందల ఎకరాల ప్రభుత్వ స్థలాలను కొల్లగొట్టారని, నిజాం దగ్గర ఖాసీం రిజ్వీ ఎలాగో.. కేసీఆర్‌కు వెంకట్రామిరెడ్డి అలా అని వ్యాఖ్యానించారు. -మిగతా 2 లో



## తెలంగాణలో భానుడి భగభగలు

- ఛత్తీస్‌ఘడ్ నుంచి ద్రోణి విస్తరణ
- 6న అక్కడక్కడా తేలికపాటి వర్షాలు

హైదరాబాద్,
ఎండలు మండుతున్న వేళ కొన్ని జిల్లాలకు వాతావరణ శాఖ కూల్ న్యూస్ అందించింది. ఈ నెల 6 నుంచి రాష్ట్రంలో పలు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని తెలిపింది. ఈ నెల 6వ తేదీన కరీంనగర్, భూపాలపల్లి, మలుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, వరంగల్, మహబూబాబాద్, -మిగతా 2 లో

# కెసిఆర్ బస్సుయాత్రతో కాంగ్రెస్,బిజెపిల్లో దడ



- అందుకే ఆగమేఘాల మీద 48 గంటల నిసేధం
- కేంద్రం చేతిలో ఇసి కీలుబొమ్మగా మారింది
- మా ఫిర్యాదులపై మాత్రం పట్టింపు లేదు
- రేవంత్ భాషపై ఫిర్యాదు చేసిన చర్యల్లేవ్
- మీడియా సమావేశంలో కెటిఆర్

తరంగాలు-హైదరాబాద్,

బీఆర్‌ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ బస్సు యాత్ర ప్రారంభంతో కాంగ్రెస్, బీజేపీ నేతల గుండెల్లో దడ పుట్టిందని బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. కేసీఆర్ బస్సు యాత్రకు వస్తున్న ప్రజా స్పందనను చూసి ఆ రెండు పార్టీలు ఓర్వలేకపోతున్నాయని కేటీఆర్ మండిపడ్డారు. అందుకే మోడీ,రేవంత్ ఒక్కటై ఇసితో నిషేధం విధించారని అన్నారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ..సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన పరుష పదజాలం మీద ఎన్నికల సంఘానికి 8 -మిగతా 2 లో

## ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫీజు

- 4వ తేదీ వరకు గడువు పెంపు

తరంగాలు-హైదరాబాద్,



ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు సంబంధించిన ఫీజు గడువును తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు పొడిగించింది. వాస్తవానికి గురువారంతో ఈ గడువు ముగియగా.. విద్యార్థులు, తల్లిదండ్రులు, కళాశాలల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు గడువును -మిగతా 2 లో



## 400 మంది మహిళలపై ప్రజ్వల్ అఘాయిత్యం

- ఇంతలా చేసిన వాడికి ఓటెందుకు వేయాలో అడగండి
- ఎన్నికల ప్రచారంలో రాహుల్ పిలుపు

తరంగాలు-శివమొగ్గ,

మాజీ ప్రధాని దేవెగౌడ మనవడు, హసన ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ పై రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. దాదాపు 400 మంది మహిళలపై ప్రజ్వల్ అఘాయిత్యానికి పాల్పడ్డాడని , వారి వీడియోలు చిత్రీకరించాడని అన్నారు . అటువంటి వ్యక్తికి ఓట్లు వేయాలని కోరిన ప్రధాన మంత్రి నరేంద్రమోడీ దేశ మహిళలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. శివమొగ్గలో జరిగిన ఎన్నికల ప్రచారసభలో పాల్గొన్న ఆయన ప్రజ్వల్‌ను మోస్ట్ రేపిస్ట్‌గా పేర్కొన్నారు. ' ప్రజ్వల్ రేవణ్ణ 400 మంది మహిళలపై అఘాయిత్యానికి పాల్పడి , వారి వీడియోలు చిత్రీకరించాడు. ఇది సెక్స్ కుంభకోణం కాదు. ఇది అతిపెద్ద అత్యాచార సంఘటన. ఓట్ల గురించి వాళ్లు అడుగుతున్నప్పుడు ప్రజ్వల్ ఏం చేశాడో ప్రతీ మహిళ తెలుసుకోవాలి. అతడి గురించి ప్రధానికి ముందే తెలుసు. అటువంటి వ్యక్తికి కర్ణాటక వేదికగా మోడీ మద్దతు పలికారు' అని రాహుల్ గాంధీ ఆరోపించారు. -మిగతా 2 లో

# నీరుగార్చిన ఫోన్ ట్యాపింగ్ కేసు



- కెసిఆర్ కుటుంబాన్ని కాపాడే యత్నం
- కెసిఆర్ పంథాలోనే సిఎం రేవంత్
- బిజెపి నేత బండి సంజయ్ ఆరోపణలు

తరంగాలు-హైదరాబాద్,

ఫోన్ ట్యాపింగ్ కేసును తెలంగాణ ప్రభుత్వం నీరుగార్చిందని.. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలు కుమ్మక్కై బీజేపీపై ఎదురుదాడి చేస్తున్నాయని బీజేపీ సీనియర్ నేత, కరీంనగర్ ఎంపి అభ్యర్థి బండి సంజయ్ ఆరోపించారు. గతంలో కేసీఆర్ మాదిరిగానే.. ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా అదే పంథాను కొనసాగిస్తున్నారన్నారు. అతిపెద్ద ఉదాహరణ ఫోన్ ట్యాపింగ్ కేసు అని స్పష్టం చేశారు. హైదరాబాద్ లోని బీజేపీ -మిగతా 2 లో



## లిక్కర్ కేసులో కవితకు మరోమారు నిరాశ

- బెయిల్ తీర్పు మే 6కు వాయిదా

న్యూఢిల్లీ
దేశవ్యాప్తంగా సంచలనం రేకెత్తించిన ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవితకు మరోసారి నిరాశ ఎదురైంది. సీబీఐ కేసులో కవిత బెయిల్ పిటిషన్‌పై తీర్పును మే 6కి వాయిదా వేస్తూ రౌస్ అవెన్యూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈడీ, సీబీఐ రెండు కేసుల్లోనూ కవిత బెయిల్ పిటిషన్లపై తీర్పును మే 6న -మిగతా 2 లో

# హరీష్ రావు రాజీనామా
## సిద్ధం చేసుకోవాల్సిందే

(మొదటి తరువాయి)

మెదక్ ఎంపీ అభ్యర్థిగా కరీంనగర్‌కు చెందిన వ్యక్తిని నిలబెట్టడం వెనక ఆంతర్యమేంటి? ఇక్కడ భారాసకు అభ్యర్థులు లేరా? అని ప్రశ్నించారు. సిద్దిపేటలో సభ పెడితే ఎవరూ రారేమోనని కొందరు నేతలు అనుమానం వ్యక్తం చేశారని, ఇక్కడి జన సంద్రాన్ని చూస్తుంటే.. నీలం మధుకు లక్ష మెజార్టీ పక్కా అనిపిస్తోందని రేవంత్ అన్నారు. మొదటిసారిగా గడీలను బద్ధలు కొట్టే అవకాశం వచ్చిందనీ, సిద్దిపేట ప్రజల పౌరుషాన్ని చూశాక సంపూర్ణమైన నమ్మకం కలిగిందని వ్యాఖ్యానించారు. పదేళ్లలో ప్రధాని మోదీ తెలంగాణకు 'గాడిద గుడ్డు' ఇచ్చారని రేవంత్ ఎద్దేవా చేశారు. భారాస, భాజపా ఒక్కటేనని వ్యాఖ్యానించారు. ముదిరాజ్ సామాజిక వర్గం వారికి మంత్రిపదవి ఇస్తానని హామీ ఇచ్చారు. పంద్రాగస్టు లోపు రుణమాఫీ చేస్తానని పునరుద్ఘాటించారు. 'సిద్దిపేట శనీశ్వరరావును పాతాళానికి తొక్కే బాధ్యత నాది. ఆగస్టు 15న సిద్దిపేటకు స్వాతంత్య్రం రాబోతోంది. హరీశ్‌రావు ఆటలు.. పంద్రాగస్టు వరకే. రైతు రుణమాఫీ చేస్తా.. హరీశ్‌రావు రాజీనామా పత్రం సిద్ధంగా ఉంచుకో. హరీశ్ రాజీనామా చేశాక.. కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తా. రూ.2లక్షల రుణమాఫీ చెయ్యగానే సిద్దిపేటలో లక్ష మందితో భారీ సమావేశం పెడతా అని రేవంత్ తెలిపారు. సిద్దిపేట గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరకపోతే శాశ్వతంగా బానిసత్వం వస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆరునూరైనా మెదక్ పార్లమెంటు నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలవాలని పిలుపు ఇచ్చారు. మొదటిసారిగా కేసీఆర్ గడీలను బద్దలు కొట్టే అవకాశం వచ్చిందని అన్నారు. గత 45 ఏళ్లుగా సిద్దిపేటను మామ, అల్లుడు పాపాల భైరవుల్లా పట్టి పీడిస్తున్నారని అన్నారు. మామా, అల్లుడి నుంచి సిద్దిపేటకు విముక్తి కల్పించడానికి వచ్చామని అన్నారు.

# నేటిరాత్రికి తిరిగి
## కెసిఆర్ బస్సు యాత్ర

(మొదటి తరువాయి)

నిర్వహిస్తారు. 6వ తేదీన సాయంత్రం నిజామాబాద్ రోడ్ షో, 7వ తేదీన కామారెడ్డి రోడ్ షో.. అనంతరం మెదక్ లో రోడ్ షోలో పాల్గొంటారు. ఈ నెల 8వ తేదీన నర్సాపూర్ అనంతరం పటాన్ చెరులో రోడ్ షో నిర్వహిస్తారు. నెల 9న సాయంత్రం కరీంనగర్ లో గులాబీ బాస్ బస్సుయాత్ర, సాయంత్రం రోడ్ షో ఉంటుంది. 10వ తేదీన చివరి రోజు సిరిసిల్లలో రోడ్ షో అనంతరం సిద్దిపేటలో బహిరంగ సభతో కేసీఆర్ బస్సు యాత్ర ముగియనుంది. కాగా, సిరిసిల్ల ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీపై అవమానకరమైన, అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేసినందుకు గానూ కేసీఆర్ ఎన్నికల ప్రచారంపై కేంద్ర ఎన్నికల సంఘం 48 గంటల పాటు నిషేధం విధించింది. ఏప్రిల్ 5న కేసీఆర్ ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ తో పాటు, తమ పార్టీ నేతలను ఉద్దేశించి అభ్యంతరకరంగా, అవమానకరంగా వ్యాఖ్యలు చేశారని కాంగ్రెస్ నేత నిరంజన్‌రెడ్డి ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. అది ఎన్నికల నియమావళికి పూర్తిగా విరుద్ధమని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై విచారణ చేపట్టిన ఈసీ.. కేసీఆర్ నుంచి సైతం వివరణ సేకరించింది. తెలంగాణ మాండలికాన్ని స్థానిక అధికారులు పూర్తిగా అర్థం చేసుకోలేకపోయారని ఆయన వివరణ ఇచ్చారు. దీనిపై సంతృప్తి చెందని ఈసీ.. గులాబీ బాస్ ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని భావించి చర్యలు తీసుకుంది. బహిరంగ సభలు, ప్రదర్శనలు, ర్యాలీలు, ఇంటర్వ్యూలు, రోడ్ షోలు, మీడియాలో బహిరంగంగా మాట్లాడొద్దని సూచించింది. బుధవారం రాత్రి 8 గంటల నుంచి 48 గంటల పాటు ఈ నిషేధం వర్తించేలా ఉత్తర్వులు జారీ చేసింది. అదే సమయంలో ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మాధ్యమాలు, ప్రింట్ మీడియాల ద్వారా ఎక్కడా ఎలాంటి ప్రచారం నిర్వహించకూడదని స్పష్టం చేసింది. మహబూబాబాద్ పట్టణంలో ప్రచారంలో ఉండగా ఈసీ అధికారులు కేసీఆర్ బస్సు యాత్ర వద్దకు చేరుకుని నోటీసులు అందించగా.. ఈసీ సూచన మేరకు బుధవారం రాత్రి 8 గంటల ముందుగానే కేసీఆర్ ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలోని తన నివాసానికి వెళ్లిపోయారు. ఈసీ గడువు ముగిసిన అనంతరం శుక్రవారం సాయంత్రం 8 గంటల తర్వాత మళ్లీ బస్సు యాత్ర కొనసాగించనున్నారు.

# ఇంటర్ అడ్వాన్స్‌డ్
## సప్లిమెంటరీ ఫీజు

(మొదటి తరువాయి)

మే 4 వరకు పొడిగిస్తున్నట్లు తెలిపింది. అన్ని జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ కూడా టీఎస్‌బీఐఈ ఖాతాకు అదే తేదీలోగా ఫీజులు చెల్లించాలని సూచించింది. తెలంగాణలో మే 24 నుంచి జూన్ 3వ తేదీ వరకు ఇంటర్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు. ఉదయం 9 నుంచి 12 వరకు ప్రథమ సంవత్సరం, మధ్యాహ్నం 2.30 నుంచి 5.30 వరకు ద్వితీయ సంవత్సరం పరీక్షలు జరుగుతాయి.

# 400 మంది మహిళలపై
## ప్రజ్వల్ అఘాయిత్యం

(మొదటి తరువాయి)

ప్రజ్వల్ ఒక మాస్ రేపిస్ట్ అని బీజేపీకి చెందిన ప్రతీఒక్క నేతకు తెలుసునని రాహుల్ ఆరోపించారు. అయినప్పటికీ అతడికి మద్దతు పలకడమే కాకుండా అతడి పార్టీతో పొత్తు పెట్టుకున్నారని విమర్శించారు. అటువంటి వ్యక్తికి ప్రచారం చేసినందుకు గాను దేశంలో ప్రతీ మహిళకు ప్రధాని మోదీ , అమిత్‌షా సహా బీజేపీ నేతలు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మరోవైపు ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ, ఎమ్ఎల్ఏ రేవణ్ణపై లైంగిక దౌర్జన్యం అభియోగాలపై కేసు నమోదైంది. దీనిపై పూర్తిస్థాయి విచారణ చేపట్టేందుకు కర్ణాటక ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్ ) ఏర్పాటు చేసింది. కేసు విచారణకు హాజరు కావాలని వీరిద్దరికీ సిట్ ఇప్పటికే నోటీసులు జారీ చేసింది. వారం రోజుల సమయం కావాలని ప్రజ్వల్ చేసిన విజ్ఞప్తిని తోసిపుచ్చిన దర్యాప్తు బృందం , ఆయనపై తాజాగా లుక్‌అవుట్ నోటీస్ జారీ చేసింది.

# కెసిఆర్ బస్సుయాత్రతో
# కాంగ్రెస్,బిజెపిల్లో దడ

(మొదటి తరువాయి)

ఇచ్చాం. కానీ చర్యల్లేవు. కేసీఆర్‌ను ఉరితీస్తాం.. లాగుల తొండలు వదులుతాం.. ముడ్డి మీద డ్రాయర్ కూడా ఉండదు.. కేసీఆర్ తల నరకండి.. కేసీఆర్ తల తెగ్గోయండి అని రేవంత్ రెడ్డి మాట్లాడారు. ఈ మాటలు ఎన్నికల సంఘానికి నీతిసూక్తులు, సుభాషితాల్లాగా వినబడుతున్నట్లుంది. ఈ మాటలు ఈసీకి వినిపించవు. అదే కేసీఆర్ నేతన్నలు, రైతుల పక్షాన మాట్లాడితే గట్టిగా ఒక్క మాట మాట్లాడితే.. 48 గంటల నిషేధం విధించారు అని కేటీఆర్ తెలిపారు. బడా భాయ్.. చోటా భాయ్ కనుసన్నల్లో కేంద్ర ఎన్నికల సంఘం పని చేయకపోతే.. తామిచ్చిన 27 ఫిర్యాదులపై స్పందించాలి. రేవంత్ మీద 8, మరో 19 ఫిర్యాదులు మిగతా పార్టీ నాయకులు, వారి వైఖరి మీద ఈసీకి ఫిర్యాదు చేశాం. ఒక్కటంటే ఒక్కదాని మీద కూడా చర్య లేదు. కొండా సురేఖకు మందలింపు తప్ప ఒక్కటంటే ఒక్క చర్య లేదు. వారి ప్రచారాన్ని నిషేధించలేదు. కేసీఆర్ బస్సు యాత్ర ప్రారంభించగానే కాంగ్రెస్‌కు, బీజేపీకి దడ పుట్టింది. స్టేట్‌లో ఇంటెలిజెన్స్ రిపోర్ట్, కేంద్రంలో ఐబీ రిపోర్టు ఎప్పటికప్పుడు ఇస్తున్నాయి. కేసీఆర్ బస్సు యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. మంచి స్పందన వస్తుందని ఆ పార్టీలకు కంటగింపుగా మారింది. 2014లో బడా భాయ్ చేసిన మోసం, 2023లో చోటా భాయ్ చేసిన మోసాన్ని పూసగుచ్చినట్టు ప్రజలకు వివరిస్తుంటే.. తట్టుకోలేక ప్రజల దృష్టిని మరల్చేందుకు ఇది ఒక పన్నాగం అనేది పార్టీ స్థిరమైన అభిప్రాయం అని కేటీఆర్ పేర్కొన్నారు. కేసీఆర్ బస్సు యాత్రకు జనస్పందన చూసిన తర్వాత రెండు పార్టీలకు నిద్ర పట్టడం లేదు. 8 -12 సీట్లు బీఆర్ఎస్‌కు వస్తున్నాయని సర్వేలు వస్తున్నాయి. మొన్నటి దాకా బీఆర్ఎస్‌ను ఒక్క సీటు కూడా గెలవనివ్వం అని అన్నారు. కేసీఆర్ బస్సు యాత్ర తర్వాత వస్తున్న స్పందనను జీర్ణించుకోలేక ఇద్దరు కూడబలుక్కొని కేసీఆర్‌ను ప్రజల వద్దకు వెళ్లనీయకుండా ఆపడం అప్రజాస్వామిక చర్య. ప్రజలు దీనికి ఓటుతోనే సమాధానం చెప్తారని అనుకుంటున్నాను అని కేటీఆర్ తెలిపారు. రేవంత్ రెడ్డి ఇంకా చండాలంగా మాట్లాడారు. ఆ మాటలు మేం అనేందుకు సిగ్గు అనిపిస్తుంది. ఆయన మాటలపై ఫిర్యాదు చేస్తే.. గోడకు చెప్పుకున్నట్టే ఉంది కానీ ఈసీ నుంచి స్పందన లేదు. కానీ కేసీఆర్ పట్ల రాకెట్ వేగంతో స్పందించి నిషేధం విధించారు. మీది నిజంగా స్వయం ప్రతిపత్తి సంస్థ అయితే.. ఎందుకు మోదీ మీద చర్యల్లేవు. మోదీకి నోటీసులు ఇవ్వాలంటే ఎందుకు వణికి చచ్చిపోతున్నారు. నడ్డాకు ఎందుకు ఇస్తున్నారు. రేవంత్ రెడ్డి విషయంలో మీ గొంతు ఎందుకు పెగడలం లేదు..? 48 గంటల పాటు కేసీఆర్ ప్రచారాన్ని నిషేధించొచ్చు కానీ కేసీఆర్ తయారు చేసిన సైన్యాన్ని మీరు అడ్డుకోలేరు అని కేటీఆర్ తేల్చిచెప్పారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వ కనుసన్నల్లో కేంద్ర ఎన్నికల సంఘం నడుస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడుతున్న మోదీకి, అమిత్ షాకు నోటీసులు జారీ చేయరు. కానీ ఆవేదనతో మాట్లాడిన కేసీఆర్‌కు మాత్రం నోటీసులు జారీ చేసి, 48 గంటల పాటు ప్రచారంపై నిషేధం విధించారని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఇవాళ రాష్ట్రంలో, దేశంలో ఉన్న పరిస్థితులు చూస్తుంటే.. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం, వారు తీసుకున్న నిర్ణయాలు దానికి అనుగుణంగా జరిగిన నియామకాలు, స్వయం ప్రతిపత్తి సంస్థలను తమ గుప్పిట్లో పెట్టుకుని ఆటాడిస్తున్నట్లు స్పష్టమవుతుంది. చివరకు ఎన్నికల కమిషన్ కూడా బీజేపీ కనుసన్నల్లో నడుస్తోంది. ఇందులో ఎలాంటి రెండో ఆలోచన, అభిప్రాయం తమకు లేదు. దేశంలో బీజేపీ వాళ్లు జాతులు, మతాల ఆధారంగా.. ప్రధాని, హోం మంత్రి మత వైషమ్యాలు రెచ్చగొట్టేలా మాట్లాడిన, విద్వేషాన్ని రెచ్చగొట్టేలా దారుణమైన వ్యాఖ్యలు చేసినా, ప్రత్యర్థ పార్టీలను బీజేపీ నాయకులు బండబూతులు తిడుతున్నా.. వాళ్ల బీజేపీ4ఇండియా అఫిషియల్ ట్విట్టర్ ముస్లింలపై విషం చిమ్ముతూ.. ప్రచారం చేస్తున్నా ఒక్క చర్య లేదు. కేంద్ర ఎన్నికల సంఘం ఎలాంటి నోటీసులు జారీ చేయలేదు అని కేటీఆర్ తెలిపారు. ఇటీవలే మోదీ దారుణంగా మాట్లాడారు. ఈ దేశంలో ముస్లింలే ఎక్కువ పిల్లలు కంటారని, వేరే వారు అధికారంలోకి వస్తే దేశ సంపదను ముస్లింలకు దోచి, పంచి పెడుతారని ఇష్టారీతిన వ్యాఖ్యలు చేస్తే దాదాపు 25 వేల మంది పౌరులు ఎన్నికల కమిషన్‌కు ఈమెయిల్ ద్వారా ఫిర్యాదు చేశారు. కానీ కనీసం మోదీకి నోటీసు కూడా ఇవ్వలేదు. చర్యలు తీసుకోవడం లేదు. మోదీకి భయపడ్డ ఎన్నికల సంఘం బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాకు నోటీసులు జారీ చేశారు. మోదీ వ్యాఖ్యలపై నడ్డా జవాబు ఇవ్వాలని తలాతోక లేని నిర్ణయం ఎన్నికల కమిషన్ తీసుకుంది అని కేటీఆర్ గుర్తు చేశారు. ఎన్నికల్లో దేవుడిని, మతాన్ని ఇన్‌వాల్వ్ చేయడం నేరం. అమిత్ షా శ్రీరాముడి బొమ్మ పట్టుకుని ఎన్నికల ప్రచారం చేశారు. దీనిపై కూడా ఫిర్యాదు చేశారు. ఎన్నికల కమిషన్ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. అయినా ఉలుకు పలుకు లేదు. బీజేపీ అభ్యర్థి అరుణ్ గోవిల్ గతంలో రామాయణం సిరీయల్‌లో రాముడి పాత్ర పోషించారు. ఆయన రాముడి ఫొటోతో ప్రచారం చేశారు. చర్య, నోటీసులు లేవు. బీజేపీ4 ఇండియా అఫిసియల్ ట్విట్టర్‌లో రాముడి ఫోటో పెట్టి మీ ఓటును బీజేపీకి వేయాలని ప్రేరేపిస్తున్నారు. మోదీ విద్వేషపూరితమైన వ్యాఖ్యలు చేసినా, హోం శాఖ మంత్రి రాముడి ఫొటో పట్టుకుని ఓట్లు అడిగానా ఉలుకు పలుకు లేదు. మత విద్వేషాలను రెచ్చగొట్టేలా, హిందూ ముస్లింలను విడదీసేలా బీజేపీ4ఇండియా దాడి చేసినా ఎన్నికల కమిషన్ మేల్కోవడం లేదన్నారు కేటీఆర్.

## లిక్కర్ కేసులో కవితకు మరోమారు నిరాశ

(మొదటి తరువాయి)

వెలువరిస్తామని జడ్జి కావేరి బవేజా గురువారం ప్రకటించారు. కాగా ఇదివరకే కవిత బెయిల్ పిటిషన్‌పై తీర్పు వాయిదా పడింది. ఏప్రిల్ 22న తీర్పును కోర్టు రిజర్వ్ చేసింది. గురువారం జైలా లేదా బెయిలా అనేది తేలుతుందని అంతా భావించారు. కానీ కవితను నిరాశకు గురిచేస్తూ తీర్పును మరోసారి కోర్టు వాయిదా వేసింది.మహిళగా కవిత బెయిల్‌కు అర్హురాలని, అరెస్ట్ నుంచి విచారణ వరకు కవితకు వ్యతిరేకంగా ఎటువంటి ఆధారాలు లేవని వాదనలు కవిత తరపు న్యాయవాదులు వాదనలు వినిపించారు. బీఆర్ఎస్ పార్టీకి స్టార్ క్యాంపైనర్‌గా ఉన్నందున ఎన్నికల్లో ప్రచారం కోసం బెయిల్ ఇవ్వాలని కవిత కోరారు. ఏడేళ్ల లోపు శిక్ష పడే కేసులకు అరెస్ట్ అవసరం లేదని, కవిత అరెస్టుకు సరైన కారణాలు లేవని, మహిళగా ఆరోగ్యపరమైన కారణాలు పరిగణలోకి తీసుకొని బెయిల్ మంజూరు చేయాలని కవిత న్యాయవాదులు కోర్టుకు విజ్ఞప్తి చేశారు. లిక్కర్ కేసులో కవిత కీలక వ్యక్తిగా ఉన్నారని సీబీఐ తరపు లాయర్లు వాదించారు. ఈ కేసుకు సంబంధించి చాలా విషయాలు కవితకు తెలుసునని, ఇతరులు ఇచ్చిన స్టేట్‌మెంట్స్, ఆధారాలపై ఆమెను విచారించినా నిజాలు చెప్పడం లేదని కోర్టుకు సీబీఐ న్యాయవాదులు తెలిపారు. హై పొలిటికల్ పవర్ ఉన్న కవిత ఈ కేసు దర్యాప్తును ఆధారాలు సాక్ష్యాలను ప్రభావితం చేయగలరని బెయిల్ ఇవ్వొద్దని సీబీఐ వాదించింది. ఇంతకు ముందు ఎక్సైజ్ పాలసీ కేసులో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, కే కవిత జ్యుడీషియల్ కస్టడీని ఈ నెల 7వ తేదీ వరకు పొడిగిస్తూ రౌస్ అవెన్యూ కోర్టు తీర్పునిచ్చింది. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో మార్చి 15న ఈడీ అరెస్టు చేసిన విషయం తెలిసిందే.

## తెలంగాణలో భానుడి భగభగలు


(మొదటి తరువాయి)

హన్మకొండ, భువనగిరి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఏపీలోనూ భానుడి ఉగ్రరూపం చూపిస్తున్నాడు. దక్షిణ ఛత్తీస్ గఢ్ నుంచి దక్షిణ తమిళనాడు వరకూ తెలంగాణ, రాయలసీమ మీదుగా సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో ద్రోణి విస్తరించి ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ క్రమంలో గురు, శుక్రవారాల్లో ఉత్తర కోస్తా, యానాం ప్రాంతాల్లో కొన్ని చోట్ల తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని చెప్పారు. దక్షిణ కోస్తాలో శనివారం ఒకటి రెండు చోట్ల ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. రాయలసీమలో శుక్రవారం తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని అన్నారు. మరోవైపు, తిరుపతిలో గురువారం వాతావరణ ఒక్కసారిగా చల్లబడింది. ఉదయం నుంచి వాతావరణం కొంచెం చల్లగా ఉండగా.. భారీ వర్షం పడింది. తిరుమల శ్రీవారి ఆలయం,
నాలుగు మాడ వీధులు చుట్టుపక్కల ఉన్న ప్రాంతాల్లో వర్షం కురిసింది. ఉక్కబోతతో అల్లాడిన ప్రజలు ఈ వర్షంతో కాస్త ఉపశమనం పొందారు. అటు, ఈదురుగాలులతో వర్షం కురుస్తున్నందున పంటలకు నష్టం కలుగుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇకపోతే తెలంగాణలో ఉష్ణోగ్రతలు భారీగా నమోదవుతున్నాయి. ఉదయం నుంచే భానుడు ప్రతాపం చూపిస్తుండడంతో జనం వణికిపోతున్నారు. ఇప్పటికే రాష్ట్రంలో పలు జిల్లాలో ఉష్ణోగ్రతలు 46 డిగ్రీలు దాటాయి. బుధవారం అత్యధికంగా నల్గొండ జిల్లా గూడపూర్‌లో 46.6 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది.

# నీరుగార్చిన ఫోన్ ట్యాపింగ్ కేసు

(మొదటి తరువాయి)

కార్యాలయంలో బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలుచేశారు. సిరిసిల్ల కేంద్రంగా ఫోన్ ట్యాపింగ్ జరిగిందని బండి సంజయ్ ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్‌పై అరెస్టులు, రిమాండ్‌లు అన్నీ జరిగాయని తెలిపారు. తీవ్రమైన ఈ కేసును నీరుగార్చేందుకు ప్రయత్నించారన్నారు. కేసీఆర్ కుటుంబాన్ని కాపాడేందుకు యత్నిస్తున్నారని చెప్పారు. ఇందులో కరీంనగర్ మంత్రి హస్తం ఉందన్నారు. అనేక ఆరోపణలపై సిట్‌లు వేయడం.. మూసివేయడం సాధారణంగా మారింది. ఇది దేశ భద్రతకు సంబంధించిన విషయం. పెద్దల ఆదేశాల మేరకే ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు రాధాకిషన్‌రావు చెప్పారు. ఇందులో నేను, రేవంత్‌రెడ్డి కూడా బాధితులమే. ఇదంతా అసెంబ్లీ ఎన్నికల నుంచి జరుగుతోంది. నా కుటుంబ సభ్యులు, సిబ్బంది ఫోన్లనూ ట్యాప్ చేశారు. ఇందులో హరీశ్‌రావు కూడా బాధితుడే. 317జీవో, టీఎస్‌పీఎస్సీ సమయంలో నన్ను అరెస్టు చేయడానికి కారణం ఫోన్ ట్యాపింగ్. దీంతో కేసీఆర్, కేటీఆర్‌కు సంబంధం ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ప్రజల ముందు వాస్తవాలను పెట్టడం లేదు. ఆ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే దీనిపై విచారణ జరిపించాలి. ఈ కేసును సీబీఐకి ఇవ్వాలి. సీబీఐకి ఇవ్వకపోతే ఈ కుంభకోణంతో హస్తం పార్టీకి సంబంధం ఉన్నట్లే' అని బండి సంజయ్ అన్నారు. వ్యవస్థను భ్రష్టు పట్టించిన, వ్యక్తిగత స్వేచ్ఛపై దాడి చేసిన ఫోన్ ట్యాపింగ్ కేసును నీరుగార్చేందుకు యత్నిస్తున్నారని.. గతంలో డ్రగ్స్, మియాపూర్ భూములు, టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ కేసు మాదిరిగానే ఫోన్ ట్యాపింగ్ కేసును మూసివేసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ తతంగమంతా సిరిసిల్ల కేంద్రంగా జరిగింది .. ఇవన్నీ బయటకు రావడంతో కేసీఆర్ కుటుంబం కరీంనగర్ లోని ఓ మంత్రితో చీకటి ఒప్పందం కుదుర్చుకున్నారని



ఆరోపించారు. కేసీఆర్ కుటుంబమిచ్చే సలహా సూచనలకు అనుగుణంగా సదరు మంత్రి పని చేస్తున్నారని.. కేసీఆర్ ఆదేశాల మేరకే ఫోన్ ట్యాపింగ్ చేశామని నిందితుడు రాధాకిషన్ రావు పోలీసుల విచారణలో వెల్లడించారని గుర్తు చేసారు. రాధాకిషన్ రావు ఇచ్చిన స్టేట్‌మెంట్ కన్ఫెష సర్టి÷డ్ కాపీని బండి సంజయ్ మీడియాకు ప్రదర్శించారు. ఫోన్ ట్యాపింగ్ లో తాను, ఇప్పటి సీఎం రేవంత్ రెడ్డి ప్రధాన బాధితులమని ఆయన గుర్తు చేశారు. ప్రజా సమస్యలపై పోరాడింది, ఫాంహౌజ్ నుండి ధర్నా చౌక్ కు కేసీఆర్ గుంజుకొచ్చేలా చేశాననే కోపంతో నన్ను టార్గెట్ చేశారన్నారు. ఒక అధికారి నా వద్దకు వచ్చి నాతోపాటు మా కుటుంబ సభ్యుల, సిబ్బంది ఫోన్లను ట్యాపింగ్ చేశారని చెప్పారని.. నేను వాడే సిమ్ కార్డును డూప్ సిమ్ తీసుకుని నా ఫోన్లన్నీ ట్యాప్ చేశారన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI. TELTEL/2022/83463

# నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వహణ







**వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు**

లోక్ సభ ఎన్నికల విధులను ప్రతి ఒక్కరు నిష్పక్షపాతంగా నిర్వహించాలని, పోటీ చేస్తున్న ప్రతి అభ్యర్థిని ఒకే తరహాలో చూడాలని సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్ అన్నారు.గురువారం న్యూ ఢిల్లీ నుంచి సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, సన్నద్ధతపై నిర్వహించిన వీడియో సమావేశంలో హైదరాబాద్ నుండి తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి పాల్గొనగా,వరంగల్ జిల్లా వీడియో కాన్ఫరెన్స్ సమావేశం మందిరం నుండి జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి పి. ప్రావీణ్య, సాధారణ పరిశీలకులు బండారి స్వాగత్ రణవీర్ చంద్, సిపి అంబర్ కిషోర్ ఝా, పోలీస్ పరిశీలకులు నవీన్ సైని, వ్యయ పరిశీలకులు ఏ. దిలీబన్, ధీరజ్ సింఘా,డి ఆర్ ఓ శ్రీనివాస్, డిసిపి అబ్దుల్ బారీ లతో కలిసి పాల్గొన్నారు.

**-సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్ మాట్లాడుతూ...**

పార్లమెంట్ ఎన్నికల సమయంలో పారదర్శకంగా విధులు నిర్వహించాలని, అందరినీ సమానంగా చూడాలని ఎవరి పట్ల పక్షపాతంతో వ్యవహరించడం చేయవద్దని తెలిపారు. ఎన్నికల విధులు భారత ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పక్కాగా జరగాలని, ఎక్కడా ఏచిన్న పొరపాటు రాకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.అదనపు బ్యాలెట్ యూనిట్ల ఎఫ్.ఎల్.సి, ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని, వంద శాతం ప్రతి ఓటరుకు ఓటర్ సమాచార స్లిప్పు పంపిణీ చేయాలని, పోలింగ్ సిబ్బందికి అవసరమైన మౌళిక వసతులు కల్పించాలని, డబ్బు, మద్యం పంపిణీ జరగకుండా పక్కా నిఘా ఏర్పాటు చేయాలన్నారు.సి విజల్ యాప్ ను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకుని వెళ్ళాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న వరంగల్ పార్లమెంటు రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ.. జిల్లాలో ఇప్పటివరకు 65 శాతం ఓటర్ సమాచార స్లిప్పులు పంపిణీ చేశామని, మిగిలిన ఓటర్లకు సైతం పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నామని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు చేస్తున్నామని, ఎన్నికలలో డబ్బు, మద్యం ప్రభావం లేకుండా అప్రమత్తంగా ఉంటూ తనిఖీలు చేపట్టామని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద కనీస మౌలిక సదుపాయాల తో పాటు వేసవి దృష్ట్యా నీడ, తాగునీరు, మెడికల్ కిట్లు, ఓ ఆర్ ఎస్ కల్పిస్తున్నట్లు తెలిపారు. అదనంగా ఈసీ ఐ నుండి స్వీకరించిన వెయ్యి బ్యాలెట్ యూనిట్ల కు ఎఫ్ ఎల్ సి నిర్వహిస్తున్నట్లు,పూర్తి కాగానే రాండమైజ్షన్ ద్వారా అసంబ్లీ సెగ్మెంట్లకు కేటాయిస్తామన్నారు. సి విజల్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని, జిల్లాలోపారదర్శకంగా ఎన్నికలను నిర్వహించేందుకు సన్నద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న వరంగల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు బండారి స్వాగత్ రణ్వీర్ చంద్ మాట్లాడుతూ,... వరంగల్ పార్లమెంటు పరిధిలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించడం జరిగిందని, పోలింగ్ కేంద్రాలలో అవసరమైన వసతులు కల్పన పూర్తయిందని,అన్ని ఏర్పాట్లు సంతృప్తికరంగా ఉన్నాయన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన భద్రత వ్యవస్థ ఏర్పాటు చేశామని, ఈవీఎం యంత్రాల తరలింపు, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల వద్ద అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఎన్నికలలో డబ్బు, మద్యం ప్రభావం ఉండకుండా నిరంతర తనిఖీలు నిర్వహిస్తున్నామని, అక్రమ డబ్బు, మద్యం పంపిణీ కాకుండా గట్టి వ్యవస్థ ఏర్పాటు చేశామని తెలిపారు.పోలీస్ పరిశీలకులు నవీన్ సైని మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా పర్యవేక్షిస్తున్నామని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి అదనంగా బలగాలను ఏర్పాటు చేసి పోలింగ్ సులువుగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని, ఎస్ ఎస్ టి బృందాలు నిత్యం చురుకుగా పనిచేస్తున్నాయని, డబ్బు మద్యం రవాణా ను అరికట్టే తీరు సంతృప్తిగా ఉందన్నారు.ఈ వీడియో సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బకు ఇలా చెక్ పెట్టండి

**-డాక్టర్ దుర్గాభవాని**

**పినపాక /తరంగాలు**



గ్రామీణ ప్రాంతాల్లో ఉండే వ్యవసాయ రైతన్నలు వడ దెబ్బ నివారణకు అధిక స్థాయిలో జాగ్రత్తలు అవసరం అని జాగ్రత్తలు పాటించకపోతే ప్రాణానికే ప్రమాదకరమని పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు దుర్గాభవాని పలు సూచనలు చేశారు. గురువారం ఆమె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మాట్లాడుతూ వడ దెబ్బ కొన్ని అనివార్య కారణాల వల్ల వస్తే బాధితుడు ఆరోగ్యంపై నిర్లక్ష్యం వహించకూడదన్నారు. వెంటనే నాటు మందులు వాడ కూడదన్నారు. ఆర్ ఎం పి డాక్టర్ల సలహాలకు దూరంగా ఉండాలని అందుబాటులో ఉండే ప్రభుత్వ పి హెచ్ సి కి వెళ్లి నెలకొన్న సమస్యపై డాక్టర్ సలహాలు,సూచనలు తీసుకోవాలన్నారు. వడ దెబ్బ వస్తే డీహైడ్రేషన్ కావడం అంటే నోటిలో తేమ లేకపోవడం, చెమటలు పట్టక పోవడం, శరీర ఉష్ణోగ్రత పెరగడం, నీరసంగా సొమ్మసిల్లడం, వణుకు పుట్టడం, మగత నిద్ర, కలవరింతలు కనపడుతాయన్నారు.ఈ లక్షణాలు కనిపిస్తే మొదట తరుచుగా నీళ్లు తాగడం ఉత్తమం అన్నారు.శరీరం సహకరించే అంత నీళ్లు తీసుకొవడం ముఖ్యం అన్నారు.ఎండలు తాపాన్ని అధికమించాలి అంటే ద్రవ పదార్థాలైనా నీళ్లు, రసాలు, కొబ్బరి నీళ్లు, పలుచని మజ్జిగ, ఫ్రెష్ ఫ్రూట్ జ్యూస్ వంటివి వాడటం మంచిదన్నారు. రోజుకు సుమారు 15 గ్లాసులు వాటర్ తీసుకోవాలని,లేత వర్ణం, తేలికైన కాటన్ దుస్తులు ధరించాలన్నారు. పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం చేయలన్నారు. రోజుకు రెండు సార్లు స్నానం చేయడం, భోజనం మితంగా భుజించడం చేయలన్నారు, ఎండ వేళ ఇంటి పాటూనే ఉండటం మంచిదన్నారు.అత్యవసర సమయాల్లో మాత్రమే బయటకు వెళ్లడం అది తప్పనిసరి అయితే గొడుగు, టోపీ, రుమాల్ వంటివి వాడటం మంచిదన్నారు.ఇంట్లో కిటికీలు తెరిచి ఉంచడం,ఫ్యాన్స్ ను వాడటం ఇలాంటి చిన్నపాటి జాగ్రత్తలు వహిస్తే వడ దెబ్బకు చెక్ పెట్టవచ్చున్నారు.

# కేంద్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే...

**-ఆగస్టు 15 వరకు రైతు రుణమాఫీ చేస్తాం...**
**-కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 5 న్యాయాలు,25 పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలి...**
**-అత్యధిక మెజార్టీతో కడియం కావ్యం గెలిపించాలి...**





**తరంగాలు ప్రతినిధి/పరకాల**

కేంద్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్,పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. గురువారం పరకాల నియోజకవర్గం గీసుగొండ మండలం ఎలుకుర్తి ఎంపీటీసీ పరిధిలోని ఎలుకుర్తి,ఆరెపల్లి గ్రామాల సమావేశం ఎలుకుర్తి గ్రామంలో, ఊకల్ ఎంపీటీసీ పరిధిలోని ఊకల్,మరియాపురం, కొనాయమాకుల గ్రామాల సమావేశం - కొనాయమాకుల గ్రామంలో నిర్వహించిన బూత్ స్థాయి కమిటీ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశాలకు ముఖ్యఅతిథిగా వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్,పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి హాజరయ్యారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ఆగస్టు 15 వరకు రైతు రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 5 న్యాయాలు,25 పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృతంగా ప్రచారం నిర్వహించాలన్నారు.వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య ను అత్యధిక మెజారిటీతో గెలిపించి పార్లమెంటుకు పంపిద్దామని తెలిపారు.రాష్ట్రంలో ఏ విధంగానైతే 6 గ్యారంటీలో అమలు చేస్తున్నామో,కేంద్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే ఐదు గ్యారెంటీ పథకాలను అమలు చేసి తీరుతామని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బూత్ లలో వచ్చిన మెజారిటీ కంటే,రెట్టింపు మెజారిటీ తీసుకురావాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు సూచించారు.పాత కొత్త అనే విభేదాలు లేకుండా ప్రతి ఒక్కరు కష్టపడి మన అభ్యర్థి కడియం కావ్య ను భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు.

# సమన్వయంతో అభివృద్ధి చేసుకోవాలి

**-మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ రేగా కాళిక**






**పినపాక /తరంగాలు**

ప్రజాప్రతినిధులు,అధికారులు సమన్వయంతో పని చేసి గ్రామాలను అభివృద్ధి చేయాలని కరకగూడెం ఎంపీపీ రేగా కాళిక అన్నారు. గురువారం కరకగూడెం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఎంపీపీ రేగా కాళిక అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఆయా శాఖల అధికారులు తమ పరిధిలో జరిగిన అభివృద్ధి కార్యకలాపాలను సభ్యులకు వివరించారు.రోజురోజుకు ఎండలు తీవ్రత ఎక్కువ ఉండడంతో గ్రామాల్లో నీటి సమస్య లేకుండా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ,తహసిల్దార్,మిషన్ భగీరథ డీఈ,వైస్ ఎంపీపీ శైలజ, ఎంపీటీసీ,అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది

**-డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ...**



**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట**

పర్వతగిరి మండల కేంద్రంలో శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ఆధ్వర్యంలో పార్లమెంట్ సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది .ఈ సమావేశంలో పాల్గొన్న ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నేతృత్వంలో దాదాపుగా 15 సీట్లు గెలిచి సోనియా గాంధీ కి కానుకగా ఇస్తామని ఇండియా కూటమి ద్వారా విడుదల చేసిన మేనిఫెస్టోలో పేద బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేసే విధంగా మేనిఫెస్టో ఉందని దేశం మొత్తం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ఎదురు చూస్తుందని అన్నారు. పాంచ్ న్యాయ్ పచ్చిస్ గ్యారెంటీలు తప్పకుండా కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుందని బిజెపి లాగా అబద్ధాలాడి ధనవంతులకే దేశాన్ని కట్టబెట్టడం బిజెపికే సాధ్యమని భారత దేశాన్ని భారత రాజ్యాంగాన్ని కాపాడాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తప్పకుండా రావాల్సి ఉందని దేశ ప్రజలందరూ రాహుల్ గాంధీ జూడో యాత్ర ద్వారా గమనించారు. ప్రధానిగా రాహుల్ గాంధీ దేశాన్ని కాపాడతారని రామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘన్పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి, ఎంపీ పసునూరి దయాకర్ , వరంగల్ జిల్లా అధ్యక్షురాలు స్వర్ణ , వరంగల్ లోక్సభ ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య , డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్, అధికార ప్రతినిధి శేఖర్ రావు, హనుమకొండ జిల్లా ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీ యం వి లాజరెస్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులను ఆదుకుంది మోడీ ప్రభుత్వమే

**-వరంగల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేష్...**



**తరంగాలు ప్రతినిధి/వరంగల్**

గ్రేటర్ వరంగల్ పరిధిలోని హంటర్ రోడ్డులో గల వేద కన్వెన్షన్ హాల్ లో హన్మకొండ జిల్లా గిరిజన మోర్చా అధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేష్ హాజరైనారు.ఈ సందర్భంగా ఆరూరి రమేష్ మాట్లాడుతూ నా గెలుపుకై గిరిజన మోర్చా గడప గడప ప్రచారం చేస్తుంది, వారి అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో గిరిజన తండాలు అభివృద్ధి చెందుతున్నాయి. గిరిజన గుడాలను గ్రామ పంచాయితీల ఏర్పాటుకు మోడీ కృషి ఎంతో ఉంది.గిరిజిన గ్రామపంచాయితీల్లో గ్రామ పంచాయితీ భవనాలకు నిధులు ఇచ్చింది కేంద్ర బీజేపీ ప్రభుత్వమే అన్నారు.ఎస్టీ లకు కేంద్ర ప్రభుత్వం నుండి అనేక సబ్సిడీ రుణాలు, పరికరాలు, వాహనాలు అందించిన ఘనత కూడా మోడీదే అన్నారు. గిరిజిన మోర్చా నాయకులు కలిసి కట్టుగా పని చేసి మోడీ అందిస్తున్న సంక్షేమ పలాలను ప్రతి ఒక్కరికి వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, పార్లమెంట్ ప్రభారి మురళీధర్, అమర్ సింగ్ తిలవాత్, సురేందర్, కృష్ణా, తిరుపతి, వెంకటేష్,శ్రీనివాస్, తేజ్ నాయక్, రాజేందర్, గణేష్,తదితరులు పాల్గొన్నారు

తరంగాలు
Tharangalu Daily News Paper

## ఈ నెల 5న జరిగే 5కె రన్ ను విజయవంతం చేయాలి

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య...**



**వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు**

ఓటరు చైతన్యంపై ఈనెల 5వ తేదీన నిర్వహించే 5కె రన్ ను విద్యార్థులు,యువత,మహిళలు అధికారులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య పిలుపునిచ్చారు.వరంగల్ జిల్లా కలెక్టరేట్ లో 5కె రన్ కు సంబంధించిన పోస్టర్ ను జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, హనుమకొండ అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, జిల్లా స్వీప్ నోడల్ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా యువజన, క్రీడల అధికారి అశోక్ కుమార్, కాలెక్టరేట్ పర్యవేక్షకులు చంద్రశేఖర్ ఇతర అధికారులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ స్వీప్ కార్యక్రమాల్లో భాగంగా ఈ నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఓటు కలిగిన ప్రతి ఓటరూ బాధ్యతగా ఓటు వేసేవిధంగా చైతన్యం తీసుకువచ్చేందుకే 5కె రన్ ను ఈ నెల 5వ తేదీన ఉదయం 6 గంటలకు హనుమకొండ జెఎన్ స్టేడియం నుండి హనుమకొండ జిల్లా కలెక్టరేట్ వరకూ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.హనుమకొండ, వరంగల్ జిల్లాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 5కె రన్ ను అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.

# పర్వతగిరి ప్రజల రుణం తీర్చుకోలేనిది

-పర్వతగిరి పెద్ద చెరువును రిజర్వాయర్ చేశా...
-నేను చదువుకున్న బడిని మాడల్ స్కూల్ చేశా....
-గ్రామానికి నాలుగు వైపులా బిటి రోడ్లు ఏర్పాటు చేశా...
-ఎర్రబెల్లి దయాకర్ రావు, అరూరి రమేష్ లు పదేళ్లలో ఎం చేశారు...
-కావ్యను బారి మెజారిటీ తో గెలిపించండి...
-పర్వతగిరి మండలాన్ని దత్తత తీసుకుంటుంది...
-స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి...





**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట**

పరోగితగిరి మండల ప్రజల రుణం తీర్చుకోలేనిదని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. గురువారం పర్వతగిరి మండల కేంద్రంలోని జేఆర్ఆర్ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన పర్వతగిరి మండల బూత్ కమిటీ ,మండల విస్తృత స్థాయి సమావేశంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు , స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ డీసిసి అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, డిసిసిబి చైర్మన్ రవీందర్ రావు తో కలిసి వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ పర్వతగిరి ప్రజల ఇంటి ఆడబిడ్డ కడియం కావ్య అని అన్నారు.పర్వతగిరి పెద్ద చెరువును రిజర్వాయర్ చేశాను. నేను చదువుకున్న బడిని మాడల్ స్కూల్ చేశాను.పర్వతగిరి గ్రామానికి నాలుగు వైపులా బిటి రోడ్లు ఏర్పాటు చేశాను. ఎర్రబెల్లి దయాకర్ రావు, అరూరి రమేష్ లు పదేళ్లలో ఎం చేశారు. పనులు నేను తెస్తే పేరు వాళ్ళు చెప్పుకునేది..... నిధులు నేను తెస్తే కమిషన్లు వాళ్ళు తీసుకునేది అన్నారు.పర్వతగిరి ప్రజల గౌరవం పెంచే విధంగా పని చేశాను. కానీ ఎన్నడూ తల దించుకునే పని చేయలేదు అన్నారు.అరూరి రమేష్ మండలానికి ఒక గెస్ట్ హౌస్ కట్టుకొని భూ దందాలు చేశాడు. ఈ మట్టిలో పుట్టిన ఈ గడ్డ మీద పెరిగిన..కొంత మంది హౌలా గాళ్ళు నాది పర్వతగిరి కాదు అంటున్నారు.పర్వతగిరి మండలంతో కొన్ని వేల జ్ఞాపకాలు నాతో ఉన్నాయి.1968లో పర్వతగిరి మండలంలో 10వ తరగతి అత్యధిక మార్కులతో పాస్ అయింది నేను ఒక్కడినే ,చదువు రాని, వినిపించి, వినిపించని వాళ్ళు నన్ను విమర్శిస్తున్నారు.ఎర్రబెల్లి దయాకర్ రావు, అరూరి రమేష్ ల మూతి మీద తన్నినట్లు పర్వతగిరి ప్రజలు ఓటు తో బుద్ధి చెప్పాలి. మీ ఇంటి బిడ్డ డాక్టర్ కడియం కావ్య పర్వతగిరి మండలాన్ని దత్తత తీసుకుంటుంది.పర్వతగిరి మండలన్నీ ఆదర్శ మండలంగా తీర్చి దిద్దుతుంది.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. అనంతరం డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ నా మండలం, నా ఊరు పర్వతగిరి.ఎంపీగా ఆశీర్వదిస్తే పర్వతగిరి మండలాన్ని దత్తత తీసుకుంటా...మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చెస్తా నని అన్నారు.మీకు అన్ని వేళలా అందుబాటులో ఉంటూ మీ కష్టసుఖలలో పాలు పంచుకుంటానని హామీ ఇచ్చారు. మే 13న జరిగే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసిసిబి చైర్మన్ మార్నెని రవీందర్, వర్ధన్నపేట నియోజకవర్గ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబిడి రాజిరెడ్డి,డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ,మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల నియామకంలో అవినీతి ఆరోపణలపై విజిలెన్స్ దర్యాప్తునకు ఆదేశాలు

**-సింగరేణి భూ నిర్వాసితులకు న్యాయం చేయాలని కోరుతూ సింగరేణి డైరెక్టర్ పి పి జి వెంకటేశ్వర రెడ్డి కి వినతి పత్రం అందజేసిన సామాజిక కార్యకర్త కర్నే బాబురావు**
**-సెక్యూరిటీ గార్డుల నియామకంలో కాంట్రాక్టర్ పై వస్తున్న అవినీతి ఆరోపణలపై విజిలెన్స్ దర్యాప్తునకు ఆదేశించిన డైరెక్టర్ ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్**



**పినపాక /తరంగాలు**

మణుగూరు ఏరియా సింగరేణి సెక్యూరిటీ కి అనుబంధంగా పనిచేస్తున్న హైదరాబాద్ కు చెందిన మురళి మ్యాన్ పవర్ సప్లై ఏజెన్సీ పై నూతన గార్డుల నియామకంలో వస్తున్న అవినీతి ఆరోపణలపై మణుగూరు కు చెందిన సామాజిక కార్యకర్త గురువారం నాడు కొత్తగూడెం హెడ్ ఆఫీస్ లో సింగరేణి ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ డైరెక్టర్ జి వెంకటేశ్వర్ రెడ్డి కి లిఖితపూర్వక ఫిర్యాదు చేయడంతో స్పందించిన డైరెక్టర్ కాంట్రాక్టర్ పై వస్తున్న అవినీతి ఆరోపణలపై తక్షణమే దర్యాప్తు చేసి నివేదిక సమర్పించాలని సింగరేణి విజిలెన్స్ అధికారులను ఆదేశించారని మణుగూరు ఏరియా సామాజిక కార్యకర్త కర్నే బాబురావు విలేకరులకు తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు, మణుగూరు ఏరియా ప్రైవేట్ సెక్యూరిటీలో ఖాళీ భర్తీ చేసుకునేందుకు నోటిఫికేషన్ ఇచ్చి సింగరేణి భూ నిర్వాసిత ప్రభావిత మరియు స్థానిక నిరుద్యోగులకు రకరకాల పరుగు పందాలు పెట్టి వారికి ఉపాధి ఆశ చూపి వారిని మోసం చేసి ఒక్కో పోస్టు లక్ష నుండి లక్ష యాభయి వేలు వరకు ఇతరులకు స్థానికేతరులకు బ్యాక్ డోర్ లో అమ్ముకుంటూ కాంట్రాక్టర్ అవినీతికి పాల్పడుతున్నారన్నారు,ఒకరకంగా మణుగూరు ప్రైవేటు సెక్యూరిటీ లో ఉద్యోగ నియామకాల్లో జరుగుతున్న అవినీతి మాఫియా పై సింగరేణి డైరెక్టర్లకు స్థానిక జి ఎం కి లిఖితపూర్వక ఫిర్యాదు చేశానని జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా కి స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు కి కూడా ఇప్పటికే ఫిర్యాదు చేశానన్నారు, దొంగలు దొంగలు ఊర్లు పంచుకున్నట్లుగా పోస్టుల అమ్మకాల్లో ఎవరెవరి భాగస్వామ్యం ఉందో నిగ్గు తేల్చాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు, భవిష్యత్తులో సింగరేణి కాంట్రాక్టర్లు కాంట్రాక్ట్ ఉద్యోగాలు అమ్ముకోవాలంటే భయపడే విధంగా చర్యలు ఉండాలని ఆయన అధికారులను కోరారు, మణుగూరు ఏరియా ఇన్ ఛార్జ్ సింగరేణి డైరెక్టర్ పి పి వెంకటేశ్వర్ రెడ్డి మణుగూరు నుండి వచ్చానని చెప్పడంతో పని ఒత్తిడిలో కూడా ఎంతో ఆత్మీయంగా మాట్లాడారని సమస్యను ఎంతో ఓపికగా విన్నారని సానుకూలంగా స్పందించడం పట్ల వెంటనే చర్యలు ప్రారంభించడం పట్ల ఫిదా అయ్యానని బాబురావు డైరెక్టర్ కి కృతజ్ఞతలు తెలిపారు, ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం స్పందించి నిర్వాసితులకు న్యాయం చేయాలని కోరారు, ఇంత జరుగుతున్న స్థానిక కార్మిక సంఘాల నాయకులు (ఎక్కువమంది) నోరు మెదపకపోవడం బాధగా ఉందన్నారు.

## కడియం కావ్యను కలిసిన యన్ హెచ్ ఆర్ ఎస్ &డబల్యూ ఈ ఓ చైర్మన్, సభ్యులు...



**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి**

వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను యన్ హెచ్ ఆర్ ఎస్ డబల్యూ ఈ ఓ చైర్మన్ మరియు సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మహమ్మద్ మొయినొద్దీన్ మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ స్థానానికి గత 36 సంవత్సరాలుగా ఏ పార్టీ కూడా మహిళకు ప్రాధాన్యత ఇవ్వలేదని ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ తరఫున బరిలోకి దిగిన కడియం కావ్య గెలుపొంది మహిళా హక్కుల కోసం పార్లమెంటులో గొంతు విప్పాలని కొరినట్లు తెలిపారు. యన్ హెచ్ ఆర్ ఎస్ %డ%డబల్యూ ఈ ఓ ఏర్పాటు అయ్యిందే మహిళా శిశు హక్కుల కోసమని తెలియ జేశారు. అనంతరం యన్ హెచ్ ఆర్ ఎస్ డబల్యూ ఈ ఓ వరంగల్, హనుమకొండ జిల్లాల ఇంచార్జి గనిపాక కుమార్ మాట్లాడుతూ చట్ట సభల్లో మహిళలకు శుభపరిణామమని తెలిపారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర అధ్యక్షులు సుధాకర్, జనరల్ సెక్రటరీ కాసగాని వేణు గౌడ్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు గోవర్ధన్ , మహిళా సెక్రటరీ దేవిక , సభ్యులు జంగా రఘువీర్ శంకర్ మల్యాల నరేందర్ బొల్లోజు సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నాగరాజు ను కలిసిన పొన్నం అశోక్ గౌడ్...





**తరంగాలు ప్రతినిధి/హనుమకొండ :**

హనుమకొండ సుబేదారి ఎమ్మెల్యే కార్యాలయంలో ఆర్టిఐ, హ్యూమన్ రైట్స్ అండ్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ వర్ధన్నపేట శాసనసభ్యులు, విశ్రాంత ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్టేట్ కాంగ్రెస్ లీగల్ చైర్మన్ గా పొన్నం అశోక్ గౌడ్ ఎన్నికైన సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు, మాల మహానాడు జాతీయ ఉపాధ్యక్షుడు మన్నే బాబురావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, ఐనవోలు మండల అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్, కూనూరు రంజిత్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి గుండెకాయ భారత రాజ్యాంగం

-దళితుల ఓట్ల కోసం బిజెపి నాయకుల మాయమాటలు...
-పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ప్రజలు తిరస్కరించాలి....
-డిహెచ్ పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదరి మారుపాక అనిల్ కుమార్...



**తరంగాలు ప్రతినిధి/వరంగల్**

దేశానికి గుండెకాయలాంటి భారత రాజ్యాంగాన్ని మార్చాలని ప్రయత్నాలు చేస్తున్న ఆర్ఎస్ఎస్ బిజెపి ప్రయత్నాలను తెలంగాణ ప్రజలు తిరస్కరించాలని దళిత హక్కుల పోరాట సమితి(డి హెచ్ పి ఎస్ )రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ అన్నారు. శివనగర్ లోని తమ్మెర భవన్ లో గురువారం విలేకరుల సమావేశంలో మారుపాక అనిల్ కుమార్ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ ఏనాడు ఈ దేశానికి పునాది అయిన రాజ్యాంగాన్ని గౌరవించలేదు. వారు మను రచించిన రాజ్యాంగాన్ని కోరుకుంటూ వచ్చారు. ఇది ముమ్మాటికి రాజ్యాంగ న్యాయానికి విరుద్ధం. రాజ్యాంగ ధర్మాన్ని అడ్డుకునే దుర్బుద్ధి,అంతరాలను సృష్టించే మను సిద్ధాంతంపై దళితులు నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటారు. అందులో భాగంగానే 2024 ఎలక్షన్స్ చాలా కీలకమైనవిగా గుర్తిస్తున్నారు. మనువాద శక్తులు 2024 ఎన్నికల్లో అధికారాన్ని తమ వశం చేసుకుంటే ముందుతరాలు ఊహించని అమానవీయమైన జీవితాలను ఎదుర్కొనే ప్రమాదం ఉందన్నారు. కాబట్టి, రాజ్యాంగ వర్గాలు తమ రాజ్యాంగ అధికారం, పాలన కోసం బిజెపి పార్టీని ఓడించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 2017 బీహార్ ఎలక్షన్లలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ఈ రిజర్వేషన్లు ఇంకెన్నాళ్లు అని ప్రశ్నించారు. ఆర్ఎస్ఎస్ బిజెపి మొదటి నుండి కూడా రిజర్వేషన్లను సమర్థించలేదు, సామాజిక వెనుకబాటుతనం కేంద్రంగా ఉన్న రాజ్యాంగంలో ఆర్టికల్ 15, 16 లను ప్రశ్నించడం ఆర్ఎస్ఎస్ బిజెపి రక్తంలోనే ఉంది. ఎస్సీ ,ఎస్టీ, ఓబీసీలు రాజ్యాంగం కల్పించిన అవకాశాల ద్వారా కొన్ని మెరుగైన అవకాశాలు పొందారు అది జీర్ణించుకోలేని ఆర్ఎస్ఎస్, బిజెపి రిజర్వేషన్లు రద్దు చేయడానికి కుటిల ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఆర్ఎస్ఎస్ ఏర్పడి 100 సంవత్సరాలు కాబోతున్న ఒక దళితున్ని, ఓబీసీని, ఆదివాసిని గాని ఆర్ఎస్ఎస్ చీఫ్ గా నియమించారా అని ఆయన ప్రశ్నించారు. ఈ సమావేశంలో డి హెచ్ పి ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు సంఘీ ఎల్లెందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి జన్ను రవి, డి హెచ్ పి ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు నిమ్మల మనోహర్,జిల్లా కార్యదర్శి రొంటాల దేవా, నాయకులు రాచర్ల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం 53వ డివిజన్లో బిజెపి విస్తృత ప్రచారం



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం

ఖమ్మంలో అన్ని పార్టీలకు అవకాశం ఇచ్చారని ఖమ్మం అభివృద్ధికి నోచుకోలేదని ఒకసారి బీజేపీకి అవకాశం ఇస్తే ఖమ్మం అభివృద్ధి చేసి చూపిస్తామని బిజెపి ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి తాండ్ర వినోద రావు సతీమణి తాండ్ర వినీల రావు 53వ డివిజన్లో జిల్లా అధికార ప్రతినిధి. వెంకటనారాయణ యాదవ్ ఆధ్వర్యంలో గురువారం విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ఖమ్మంలో అన్ని పార్టీలకు అవకాశం ఇచ్చారని ఒక్కసారి బిజెపికి అవకాశం ఇస్తే ఖమ్మంను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తామని కేంద్రంలో మోడీ సహకారంతో జిల్లా అభివృద్ధికి సహకరిస్తామన్నారు. కాంగ్రెసు టిఆర్ఎస్ లు జిల్లాకు చేసింది ఏమీ లేదని కేంద్రం ఇప్పటికే అనేక రకాల పథకాలు ప్రవేశపెట్టి దేశ ప్రజలను అన్ని రంగాల్లో ముందుంచిందన్నారు. తన భర్త వినోద్ రావుకు ఒక అవకాశం ఇచ్చి గెలిపిస్తే జిల్లా మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో 53వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి ధనియాకుల వెంకటనారాయణ యాదవ్, మంద సరస్వతి, విజయ రెడ్డి, నాగరాజు, రవీందర్, తాజ్మత్ భద్రం, శ్రీలత, దాసరి వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలి

**-కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి...**



తరంగాలు ప్రతినిధి/తొర్రూరు:

ఈనెల13న జరిగే వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్,బిజెపి అభ్యర్థులను చిత్తుగా ఓడించి కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ ఆధ్వర్యంలో గురువారం వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోరుతూ పట్టణ కేంద్రంలోని బీరప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి 11,12 వార్డులలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో ఫాసిస్ట్ బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని,బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ఒక్కటేనని, రెండు పార్టీలు కలసి దేశం, రాష్ట్రంలో ప్రజలమధ్య ద్వేషాన్ని రగిలించి దేశాన్ని మతాలు,కులాలు ప్రాంతాల వారిగా విభజించి పరిపాలన కొనసాగిస్తూ ప్రజల జీవితాలతో ఆడుకుంటూ పైశాచిక ఆనందాన్ని పొందుతన్నాయని తెలిపారు.కుటుంబ నియంతృత్వ పరిపాలన సాగించిన కెసిఆర్ ను అసెంబ్లీ ఎన్నికలలో ఇంటికి సాగనంపినట్లే మతతత్వ బీజేపీ పార్టీని మే 13న జరిగే లోకసభ ఎన్నికలలో ఓడించి ఇంటికి పంపి, కాంగ్రెస్ పార్టీని ఆదరించి లౌకిక, ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునేలా ప్రజలు ఆలోచన చేయాలని కోరారు.రాష్ట్రవిభజన చట్టంలోని హామీలు నెరవేరాలంటే తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ దేశ అభివృద్ధి,సార్వభౌమత్వం కోసం తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా వదిలిన గాంధీ వారసుడు,దేశ వ్యాప్తంగా ప్రాణాలకు తెగించి పాదయాత్ర ద్వారా దేశ ప్రజల కష్టాలను తెలుసుకొని తీర్చే ఆలోచన, ఔదార్యం వున్న రాహుల్ గాంధీని ప్రధానిగా చేయాలని,రాహుల్ గాంధీ ప్రధాని కావాలంటే తెలంగాణలో ఉన్న అన్ని పార్లమెంట్ సీట్లు గెలవాలన్నారు. వరంగల్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి కావ్యకు పాలకుర్తి నియోజకవర్గంలో 50 వేల కు పైగా మెజార్టీ వచ్చేలా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి మాజీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య,వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పెదగాని సోమయ్య, కౌన్సిలర్లు భూసాని రాము,దొంగరి రేవతి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ యాదవ్,యూత్ పట్టణ అధ్యక్షుడు మహేష్ యాదవ్, నాయకులు ధరావత్ సోమన్న, గంజి దేవేందర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, వెంకటాచారి,అలువాల సోమయ్య,దొంగరి శంకర్, బిజ్జాల అనిల్, వెంకన్న యాదవ్, రవి, రమేష్, వినోద్ కుమార్, జలగం వెంకన్న, కృష్ణమూర్తి, ప్రవీణ్ రెడ్డి, రోహిన్, మధు, మహేశ్వరి,రాణి, అనిత, యశోద తదితరులు పాల్గొన్నారు.

# మన ఇంటి పార్టీ బీఆర్ఎస్

**-ఈ పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపు మాదే**
**-మేము ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ తెలంగాణ ప్రజల ప్రయోజనాలు, మనోభావాలు కాపాడేందుకు పనిచేస్తాం**
**-మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**



తరంగాలు ప్రతినిధి/తొర్రూరు

మన ఇంటి పార్టీ బీఆర్ఎస్ అని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపు మాదే మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ధీమా వ్యక్తం చేశారు.గురువారం పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరు మండల పరిధిలోని మదూర్, వెలికట్ల, భూక్యా తండా, పెద్దమంగ్యాతండా, టీక్యతండా, చింతలపల్లి కొమ్మనపల్లి తండా, హచ్చుతండా,గుర్తురు, కంఠాయపాలెం ఫతేపురం, పొలెపల్లి,మాటేడు, చెర్లపాలెం, గోపాలగిరి, చీకటాయపాలెం, హరిపిరాల, కర్కాల, వెంకటాపురం, అమర్ సింగ్ తండా, దుబ్బు తండా గ్రామాల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు , మాజీ శాసనసభాపతి సిరికొండ మధుసూదన చారి పాల్గొని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేసారు. ఈ సందర్భంగా దయాకర్ రావు మాట్లాడుతూ..ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ తెలంగాణ ప్రజల ప్రయోజనాలు మనోభావాలు కాపాడడం కోసం బిఆర్ఎస్ పార్టీ పనిచేస్తుందని అన్నారు.తెలంగాణలో అభివృద్ధి సంక్షేమం ఇలాగే కొనసాగాలని.. లేనిపక్షంలో ప్రజల పక్షాన పోరాటం చేస్తామని మాజీమంత్రి ఎర్రబెల్లి అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 4నెలల లోపే బిఆర్ఎస్ లేని లోటు కనబడుతుందన్నారు.తెలంగాణ తెచ్చిన బిఆర్ఎస్ పార్టీని ప్రజలు ఆదరిస్తారని 10 సంవత్సరాలు కాలంలో అద్భుత పరిపాలన అందించి.. దేశానికి ఆదర్శంగా నిల్చమని అన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ 8 నుండి 10 సీట్లు వస్తున్నాయి అని సర్వేలు చెబుతున్నాయి. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ నుండి ఉద్యమకారుడు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మారేపల్లి సుధీర్ కుమార్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.ఒక ఉద్యమకారునికి ఇద్దరు మోసగాళ్లకు మధ్యల జరిగే ఈ ఎన్నికలు,తెలంగాణ కోసం గొంతెత్తి, తెలంగాణ హక్కులు కాపాడేది బీఆర్ఎస్ మాత్రమే. అందుకే పార్లమెంటులో మన బీఆర్ఎస్ దళం ఉండాలని మాజీ మంత్రి దయాకర్ రావు అన్నారు. కాంగ్రెస్ బిజెపి పార్టీలకు ఎందుకు ఓటు వెయ్యాలి, కడియం శ్రీహరి బీఆర్ఎస్ పార్టీకి చేసిన మోసానికి శాశ్వతంగా తన రాజకీయ సమాధి తప్పదు..బిజెపిలో చేరిన ఆరూరి రమేష్ వర్ధన్నపేట ప్రజలను మోసం చేసిండు అని అన్నారు.మోసం చేసిన వాళ్లని ఓటుతో సమాధానం చెప్పాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ రాగానే రైతులు, నేతన్న ఆత్మహత్యలు, కరెంట్ పోవుడు, మోటార్లు కాలుడు మళ్లీ స్టార్ట్ అయినయ్ అన్నారు. కాంగ్రెస్ నేతలు ఇచ్చిన హామీలు నెరవేరాలంటే బీఆర్ఎస్ గెలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ఖర్చుల వివరాలు అందజేయాలి

**-కేంద్ర ఎన్నికల వ్యయ పరిశీలకులు ఏ. దిలిబన్, ధీరజ్ సింగా...**
**-అభ్యర్థుల ఎన్నికల వ్యయాల పరిశీలన....**



వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు

పార్లమెంట్ ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల ఖర్చుల వివరాలను విధిగా అందజేయాలని కేంద్ర ఎన్నికల పరిశీలకులు ఏ. దిలిబన్, ధీరజ్ సింగా లు అన్నారు.ఎన్నికల వ్యయ పరిశీలన లో భాగంగా గురువారం వరంగల్ కలెక్టరేట్ కార్యాలయంలో అభ్యర్థులు ఇప్పటివరకు నిర్వహించిన వ్యయ సంబంధిత రిజిస్టర్ లను ఎక్స్ పెండేచర్ అబ్జార్వర్లు పరిశీలించారు.ఎన్నికల బరి లో ఉన్న 42 మంది అభ్యర్థులలో 32 మంది మాత్రమే వారు నిర్వహిస్తున్న ఎన్నికల ఖర్చుల సంబంధిత రిజిస్టర్ లను సమర్పించగా పరిశీలించడం జరిగిందని, ప్రజా ప్రాతినిధ్య చట్టం సెక్షన్ 77 ప్రకారం అభ్యర్థులు విధిగా హాజరై ఎన్నికల ఖర్చులు పరిశీలించుకోవాలని, హాజరు కానీ 10 మంది అభ్యర్థులకు నోటిసులు అందజేయడం జర్గుతుందని తెలిపారు.ఈ నెల 6, 10తేదీలలో రెండవ, మూడవ దఫా పరిశీలనకు ఎన్నికల ఖర్చుల రిజిస్టర్లు తీసుకొని రావాలని అన్నారు.ఎన్నికల ప్రచారం దృష్ట్యా అభ్యర్థులే కాకుండా వారి సంబంధిత ఏజెంట్లు కూడా ఇట్టి వ్యయ సంబంధిత రిజిస్టర్లను పరిశీలనకు పంపే వెసులుబాటు ఉందని,ఇట్టి కార్యక్రమం లో జిల్లా వ్యయ పరిశీలన నోడల్ అధికారి రామిరెడ్డి, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి,7 అసంబ్లీ సెగ్మెంట్లలో ని సహాయ వ్యయ అధికారులు, పోటీ చేసే అభ్యర్థులు, వారి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కడియం కావ్య ను అఖండ మెజారిటీతో గెలిపించాలి

**-ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి...**



తరంగాలు ప్రతినిధి/పాలకుర్తి పాలకుర్తి మండలం నరబోయిన గూడెం, వావిలాల గ్రామాలలో పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా కడియం కావ్య గెలుపే లక్ష్యంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో పాలకుర్తి సత్తా చాటాలి, అసెంబ్లీ ఎన్నికల కంటే కడియం కావ్య కి అఖండ మెజారిటీ అందించాలన్నారు.నియంత, దోపిడి పాలన నుండి పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు 2023 అసెంబ్లీ ఎన్నికల్లో విముక్తి పొందారు. గత 15 ఏళ్లుగా పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు నరకాన్ని అనుభవించారు గ్రామాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసే బాధ్యత నాది, ఆగస్టు 15 వరకు రైతు రుణమాఫీ చేస్తామని చెప్పారు.బిజెపి, బీఆర్ఎస్ పార్టీలకు ఓటు వేస్తే గ్రామాల అభివృద్ధి, రాష్ట్ర అభివృద్ధి తుంగలోకి తొక్కుతారు అని అన్నారు.పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రైతులు హరిగోసపడ్డారు. దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని దళిత సమాజాన్ని మోసం చేశారు. దళితులకు మూడెకరాల భూమి అని సెంటు భూమి ఇవ్వకుండా, దళితుల భూములను బిఆర్ఎస్ నాయకులు గుంజుకున్నారని తెలిపారు.బిఆర్ఎస్ చేసిన తప్పిదాలే రైతులకు శాపంగా మారింది కమిషన్ల కకృతితో రిజర్వాయర్ల వరద కాలువలు పూర్తి చేయలేదు, రిజర్వాయర్ పనులు పూర్తి చేసి ఈ ప్రాంత రైతాంగానికి ప్రతి ఎకరాకు సాగు మీరు అందించే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ముఖ్యనాయకులు, సీనియర్ నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, యూత్ నాయకులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, వివిధ గ్రామ కాంగ్రెస్ కుటుంబ సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

# మా మద్దతు కాంగ్రెస్ అభ్యర్థికే మాస్ లైన్

**-ప్రకటించిన పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు**
**-గుమ్మడి కార్యాలయంలో కృతజ్ఞతలు తెలిపిన రఘురాం రెడ్డి**




తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం

మతతత్వ బీ జేపీ, నిలకడ లేని బీ ఆర్ఎస్ లను అడ్డుకునేందుకు ఈ లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘు రాం రెడ్డికి మద్దతు ప్రకటిస్తున్నా అని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు అన్నారు. గురువారం ఆ పార్టీ కార్యాలయానికి సీపీఎం, సీపీ ఐ బల్పర్చిన కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి మర్యాద పూర్వకంగా వెళ్లి కలిశారు. ఈ సందర్భంగా చంద్ర కృష్ణ మూర్తి హాల్ లో జరిగిన సమావేశంలో మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, గుర్రం అచ్చయ్య తదితరులతో కలిసి పోటు రంగారావు మాట్లాడుతూ..విద్వేషాలను రెచ్చగొడుతున్న బీజేపీ ని నిలువరించడమే తమ లక్ష్యమన్నారు. రఘురాం రెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపిస్తామని ప్రకటించారు. ఎంతో మంచి పరిణామం:రఘురాం రెడ్డి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాం మాట్లాడుతూ..వామపక్షాలు అన్నీ తనకు మద్దతు ప్రకటించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. మీ నమ్మకం నిలబెట్టుకునేలా పనిచేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీ నారాయణ, సీనియర్ నాయకురాలు మద్దినేని స్వర్ణ కుమారి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువాళ్ళ దుర్గా ప్రసాద్, నగర అధ్యక్షులు మహమ్మద్ జావేద్, మహిళా జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, మాస్ లైన్ నాయకులు ఆవుల అశోక్, ఆవుల వెంకటేశ్వర్లు, పీ డీ ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆజాద్, పుదులూరి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆమనగల్లు మున్సిపల్ పరిధిలో కాంగ్రెస్ ప్రచారం

తరంగాలు-ఆమనగల్లు

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలో పార్లమెంట్ ఎన్నికల ప్రచార భాగంగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి తదుగా గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచార భాగంగా ఈరోజు సాయంత్రం బస్టాండ్ పరిధిలో ప్రచారం నిర్వహించడం జరిగింది కార్యక్రమం జిల్లా గ్రంథాలయం మాజీ డైరెక్టర్. పసుపుల జంగయ్య, గాజుల శీను, రేవంత్ మిత్రమండలి రాష్ట్ర నాయకుడు గుండ్రాతి కుమార్ గౌడ్ ,ఎండి జలాల్, కొండల్, చిన్న మైసయ్య, కొమ్ము వెంకటయ్య,.



# మోడీ ముందు చూపుతోనే దేశం అభివృద్ధి

**-వరంగల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేష్**







**తరంగాలు ప్రతినిధి/వరంగల్**

ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రేటర్ వరంగల్ పరిధిలోని డివిజన్ 56,06,05 లలో హన్మకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ , బిజెపి శ్రేణులతో కలిసి వరంగల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వెయ్యాలని ప్రజలను కోరారు. ఉమ్మడి వరంగల్ జిల్లాను అడగకున్నా అన్ని విధాలా అభివృద్ధి చేసిన ఏకైక వ్యక్తి మన ప్రధాని నరేంద్రమోడీ అని అన్నారు. అమృత్ పథకం ద్వారా వరంగల్ మహా నగరం రూపు రేఖలు మార్చుతున్నారన్నారు. వరంగల్ పట్టణ ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం కాజీపేట లో వ్యాగన్ ఫ్యాక్టరీ ఏర్పాటు కు ఆమోదం తెలిపారు. భద్రకాళి బండ్, వెయ్యి స్థంబాల గుడి మరమ్మతులు కూడా కేంద్ర ప్రభుత్వం నిధులతోనే చేయడం జరుగుతుందన్నారు. గ్రేటర్ వరంగల్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు.మామునూరు ఏర్పాటు పునరుద్ధరణ పనులకు శ్రీకారం చుడుతానన్నారు. రామప్ప దేవాలయానికి యూనెస్కో గుర్తింపు రావడానికి మోడీ కృషి ఎంతగానో ఉందని తెలిపారు. గ్రేటర్ వరంగల్ చుట్టూ ఔటర్ రింగ్ రోడ్డు పనులు పూర్తి చేసి రవాణా వ్యవస్థకు ఇబ్బందులు లేకుండా చేసిన ఘనత మోడీది అన్నారు. కాంగ్రెస్ వారు గత పాలనలో వరంగల్ కి ఏమి చేశారో చెప్పి ఓట్లు అడగాలని ప్రశ్నించారు. వరంగల్ అభివృద్ధి కోసం తట్టెడు మట్టి అయిన పోసింద్రా? అని ప్రశ్నించారు.రాష్టంలో కాంగ్రేస్ ప్రభుత్వంరాగానే కరువు వచ్చిందన్నారు.కాంగ్రెస్ తో ఎలాంటి అభివృద్ధి జరగదు.. కేంద్రంలో కాంగ్రెస్ వచ్చేది లేదు..సచ్చేది లేదన్నారు.దేశం మొత్తం మోడీ నాయకత్వం కోరుకుంటోంది అన్నారు.ప్రచారంలో విశేష స్పందన లభిస్తుంది. మోడీ ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని స్వచ్ఛందం ప్రజలే చెప్తున్నారు.పార్టీ కోసం కష్టపడినా కార్యకర్తలను ఎల్లప్పుడు కాపాడుకునే బాధ్యత నా పైన ఉందన్నారు.కార్యకర్తలు కష్టపడండి గెలుపు మనదే మన మెజార్టీ కోసం చూసి ఇతర అభ్యర్థులు సొమ్మసిల్లి పోవాలి.13 తేదీన కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి నన్ను ఆశీర్వదించండి అని కోరారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ,ఎస్సి మోర్చ రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్,డివిజన్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి అభ్యర్థి గెలుపు కొరకు బిజెపి, ఎమ్మార్పీఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం



**తరంగాలు /సంగెం**

భారతీయ జనతా పార్టీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి ఆరురి రమేష్ గేలుపించుటకు బిజెపి నాయకులు,ఎం ఆర్ పి ఎస్ నాయకులు చతల్లా రమేష్ బృందం , బిజెపి బూత్ కమిటీ సభ్యులతో కలిసి నార్లవాయి, ముమ్మడివరం గ్రామ బూత్ 206 లోఇంటి ఇంటికి బిజెపి కరపత్రాలు డోర్ స్టీకర్స్ పంపిని చెస్తు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన వారు భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి మొలుగూరి శ్రీనివాస్ ఛౌకీధార్ హాజరై మాట్లాడాతు గత పది సంవత్సరాల నుండి నరేంద్ర మోడీ ప్రభుత్వం గ్రామాలలో ప్రతి ఇంటికి మరుగుదొడ్డి ఉచిత బియ్యం ఉచిత గ్యాస్ కనెక్షన్స్ సీసీ రోడ్లు డబ్బింగ్ యాడు స్మశాన వాటికలు జాతీయఉపాధి పథకం 100రోజుల పని కరోనా వ్యాక్సిన్ ముద్ర లోన్లు అనేకమైన సంక్షేమ పథకాలు అందిస్తున్నారు కావున ఆరురి రమేష్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించి మోదీకి కానుకగా ఇవ్వాలని మరోసారి కేంద్రంలో మోది సర్కార్ ను తీసుకురావలసిందిగా ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తున్నాం ఈకార్యక్రమంలో పాల్గొన్నారు బూత్ అధ్యక్షులు లక్క శ్రీనివాస్ బూత్ ప్రధాన కార్యదర్శి తాళ్ళపెల్లి రాజమౌళి యువమోర్చ సంగెం మండల అధ్యక్షులు అవనిగంటి సతీష్ సీనియర్ నాయకులు పరికిస్వామి మచ్చిక సుదర్శన్ నర్సింహస్వామి పాల్గొన్నారు

## మోడీ పాలనలో పేద వర్గాలకు మొండి చేయి

**- రాష్ట్ర ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ఆచార్య కూరపాటి వెంకట్ నారాయణ...**

**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:**



మోడీ పాలనలో 80 కోట్ల ప్రజలకు రేషన్ బియ్యం పంపిణీ చేయడం అంటే 80 కోట్ల మంది నిరుపేదలుగా మిగిలిపోయి ఉన్నట్లేనని ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ ఆందోళన చెందారు. గురువారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆచార్య వెంకటనారాయణ మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత ధనవంతులైన కుబేరులు భారతదేశంలో వెలుగుతున్నారని,80 కోట్ల పేద ప్రజలు ఆర్థిక సంక్షోభంలో చిక్కిపోయినారని,30 కోట్ల యువకులు నిరుద్యోగులుగా మిగిలారని ఇందుకు మోడీ పాలన కారణం కాదా అని ప్రశ్నించారు. దేశంలోని 450 ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు కేంద్ర నిధులు లేక పరిశోధన కుంటుపడిందని, విద్యార్థులకూ వసతి గృహ హాస్టల్స్ లేక నిర్వీర్యం అయిపోయాయన్నారు. ఆయన పాలన కాలంలో దేశంలో వందలాది ప్రైవేటు విశ్వవిద్యాలయాలు, వేలాది కార్పొరేట్ కళాశాలలు పేద ప్రజల రక్తాన్ని పీడించుకొని తింటూ ఉంటే, కేంద్రం కండ్లప్పగించి చూస్తూ ఉందని ఎద్దేవా చేశారు.గత పది సంవత్సరాల కాలంలో 8 లక్షల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే కనీసం మద్దతు ధర కల్పించాలని ఢిల్లీ కేంద్రంగా ధర్నా చేసినప్పుడు 750 మంది పేద రైతులను ఫోట్టన పెట్టుకున్నారని, మోడీ రైతు పక్షాన నిలబడలేకపోయాడని అందుకే రాష్ట్రంలో మార్పు కోరినట్లే కేంద్రంలో కూడా దేశ ప్రజలు మార్చేందుకు సిద్ధమైనారని అందులో భాగంగా తెలంగాణ ప్రజలు కూడా ప్రభుత్వాన్ని మార్చే దిశలో కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టిన అభ్యర్థులను గెలిపించాలని విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఇంకా ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్, పూలే ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ మాట్లాడుతూ దశాబ్ద కాలంగా బడుగుల కుల గణన చేయని మోడీకి బై బై చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మంద వీరస్వామి తెలంగాణ కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు, బీసీ న్యాయవాదుల సంఘం నాయకులు, గునిగంటి శ్రీనివాస్ గౌడ్, దయాల సుధాకర్, రాచకొండ ప్రవీణ్, చారి తదితరులు పాల్గొన్నారు.

## నా సేవలను దేశ వ్యాప్తంగా విస్తరిస్తా

**-వినియోగదారులు మోసపోకుండా చూడడమే లక్ష్యం...**
**-నేషనల్ జాయింట్ సెక్రటరీగా ఎంపిక కావడం సంతోషంగా ఉంది...**
**- డాక్టర్ అనితా రెడ్డి...**



**తరంగాలు ప్రతినిధి/హన్మకొండ** ది. నేషనల్ కన్జుమర్ రైట్స్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్మన్ గా ఇప్పటి వరకు సేవలందించిన డాక్టర్ అనితా రెడ్డి ప్రమోషన్ పై నేషనల్ జాయింట్ సెక్రటరీగా ఎంపిక అయ్యారు. రాష్ట్ర స్థాయి లో డాక్టర్ అనితా రెడ్డి అందించిన సేవలను గుర్తించి నేషనల్ లెవల్ పదవిని అందించామని ది. నేషనల్ కన్జుమర్ రైట్స్ కమిషన్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ సాయి రమేష్ ,నేషనల్ అడ్మిన్ చైర్మన్ రామానుజ స్వామి తెలిపారు.ఇక నుండి నేషనల్ లెవల్ లో వినియోగదారులకు సేవలందించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ నేషనల్ లెవల్ పదవి రావడం సంతోషంగా ఉందని ఇక నుండి నా సేవలను దేశ వ్యాప్తంగా విస్తరించే అవకాశం వచ్చిందని దీనితో బాధ్యత మరింత పెరిగిందని , మరింతగా అవగాహన కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని, వినియోగదారులు మోసపోకుండా చూడడమే లక్ష్యం గా పని చేస్తూ అవగాహన కార్యక్రమాలు విస్తరిస్తామని తెలిపారు, నేషనల్ జాయింట్ సెక్రటరీగా ఎంపిక చేసినందుకు ఫౌండర్ చైర్మన్ డాక్టర్ సాయి రమేష్ గారికి కృతజ్ఞతలు తెలియచేసారు. డాక్టర్ అనితా రెడ్డి నేషనల్ జాయింట్ సెక్రటరీ ది. నేషనల్ కన్జుమర్ రైట్స్ కమిషన్

# కంకణబద్ధులై పని చేయాలి

**-ఈ ఎన్నికల్లో చరిత్ర తిరగరాయబోతున్నాం**
**-కాంగ్రెస్ మోసంతో ప్రజలు ఆలోచనలో పడ్డారు**
**-గడప గడప కు వెళ్లి ప్రజలతో మమేకం కావాలి**
**-కార్యకర్తలే కధానాయకులు**
**-బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామ**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో**

ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన ఖమ్మం టూ టౌన్ ఏరియా కార్యకర్తల సమావేశంలో బీఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పాల్గొన్నారు.కాంగ్రెస్ మోసం వల్ల ప్రజల్లో మార్పు వచ్చిందనీ ప్రతి కార్యకర్త కంకణబద్ధులై గడప గడపకు వెళ్లి తలుపు తట్టి ప్రజలతో ఏకమై మంచి మెజార్టీతో గెలిపించాలని బీఆర్ ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. పార్టీ జిల్లా. కార్యాలయంలో గురువారం జరిగిన ఖమ్మం టూ టౌన్ ఏరియా పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. సమయం తక్కువుగా ఉన్నందున అందరం కష్టపడి పని చేద్దామని చెప్పారు.జిల్లాలో కేసీఆర్ సభలు సక్సెస్ అయ్యాయని, ప్రజలు ఆలోచనలో పడ్డారని తెలిపారు. కాంగ్రెస్ చేసిన మోసంపై ప్రజల్లో విస్తృత చర్చ నడుస్తోందని పేర్కొన్నారు.మంచి వాతావరణం ఉందని, బూత్ స్థాయిలో రాత్రి%శీ% బవళ్ళు కష్టపడి పని చేయాలన్నారు. కార్యకర్తలే కదానాయకులని కష్టించి పని చేస్తే టూ టౌన్ లో మంచి మెజార్టీ ఖాయమన్నారు.పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ నామ నాగేశ్వరరావు మంచి మెజార్టీతో గెలవబోతున్నారని చెప్పారు. 13 న జరిగే ఎన్నికల్లో చరిత్ర తిరగరాయబోతున్నామని చెప్పారు.కాంగ్రెస్ చేసిన మోసాన్ని ప్రజలు గ్రహించి, ఆలోచనలో పడ్డారని, వారిని వ్యక్తిగతంగా క్షేత్ర స్థాయిలో కలిసి ఓట్లు రాబట్టాలని అన్నారు ప్రజలు,కార్యకర్తల వల్లే నాయకులకు పదవులని అన్నారు పార్టీ ఇచ్చిన గౌరవాన్ని నిలబెట్టుకుని, ప్రజల్లో ఎదగాలన్నారు . రాష్టంలో 12 ఎంపీ సీట్లను గెలవబోతున్నట్లు పలు సర్వేలు స్పష్టం చేస్తున్నాయని తెలిపారు. కేసీఆర్ సభలకు వచ్చిన జనాన్ని చూసి కాంగ్రెస్ కు వణుకు పుట్టిందన్నారు. అన్ని వర్గాల్లో కాంగ్రెస్ పట్ల తీవ్ర వ్యతిరేకత వచ్చిందని, ప్రతి ఇంటికి వెళ్లి వారిని కదిలించాలని అన్నారు. ప్రజలే అంతిమంగా న్యాయ నిర్ణేతలని, వారితో కలిసి పని చేస్తే నామ మంచి మెజార్టీతో గెలవబోతున్నారని తెలిపారు. రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా ప్రయోజనాలు నెరవేరాలన్నా నామ నాగేశ్వరరావు గెలుపు తప్పనిసరన్నారు. నామ గెలిస్తే ఇక్కడే ప్రజల మధ్య ఉంటారని, కానీ ఆ పార్టీ అభ్యర్థి ఎక్కడుంటారో తెలియని దుస్థితి నెలకొందన్నారు.ఈసీ ద్వారా కేసీఆర్ కు నోటీస్ ఇప్పించి, కావాలనే ఆయన్ని 48 గంటల పాటు మాట్లాడకుండా నిర్బంధం చేసారని పేర్కొన్నారు. బీసీ కి రెండోసారి రాజ్యసభ ఇచ్చి గౌరవించిన కేసీఆర్ రుణాన్ని బీసీలంతా తీర్చుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, శీలంశెట్టి వీరభద్రం , బుర్రి వెంకట్, పొన్నం వెంకటేశ్వర్లు,వెంకటరమణ , మోతారపు సుధాకర్, దోరేపల్లి శ్వేత, పగడాల శ్రీదేవి ,వినయ్ , పార్థసారధి, తాజుద్దీన్ , తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపీ శ్రీనివాస్ పై సుమోటో గా కేసు నమోదు

**-తెలంగాణ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ లీగల్ అండ్ ఆంటీక్వాకరీ చర్యలు...**
**-బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామని హామీ...**
**-ఇంకా పరారీలోనే ఆర్ఎంపీ శ్రీనివాస్...**





**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట**

వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో కత్తి నవీన్ అనే యువకుని మృతికి కారణమైన ఆర్ఎంపీ శ్రీనివాస్ పై తెలంగాణ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ చర్యలు చేపట్టింది. నవీన్ కు నిర్లక్ష్యపూరిత వైద్యం అందించిన శ్రీనివాస్ నిర్వాకంపై సుమోటో గా కేసు నమోదు చేసింది. గురువారం తెలంగాణ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ లీగల్ అండ్ ఆంటీక్వాకరీ టీమ్ వర్ధన్నపేట పట్టణానికి వచ్చింది. డాక్టర్ శేషుమాధవ్ నేతృత్వంలోని బృందం వర్ధన్నపేట ఫిరంగిగడ్డలోని ఆర్ఎంపీ శ్రీనివాస్ కు చెందిన లక్ష్మీ క్లినిక్ కు వచ్చింది. ఐతే, క్లినిక్ మూసేసి ఉండడంతో టీమ్ సభ్యులు చుట్టుపక్కల ప్రజలతో మాట్లాడారు. అనంతరం నవీన్ కుటుంబసభ్యులను పరామర్శించారు. నవీన్ మృతికి దారి తీసిన పరిస్థితులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేలా చేసి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడిన డాక్టర్ శేషుమాధవ్, ఆర్ఎంపీలు ఇష్టం వచ్చినట్లుగా ట్రీట్మెంట్ చేయవద్దని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే ఆర్ఎంపీలు, డాక్టర్లపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇదిలా ఉంటే, నవీన్ మృతికి కారణమైన ఆర్ఎంపీ శ్రీనివాస్ ఇంకా పరారీలో ఉన్నాడు. శ్రీనివాస్ ఆచూకీ కనుక్కోవడానికి అన్ని విధాలుగా ప్రయత్నిస్తున్నామని పోలీసులు తెలిపారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# బిఆర్ఎస్ నుండి సిపిఎం పార్టీలోకి భారీ చేరికలు

**- పేదల కోసమే నిరంతరం పోరాడుతాం**
**-సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని ఓడించండి**
**-బొట్ల చక్రపాణి జిల్లా కార్యదర్శి**



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

హనుమకొండ నగరంలో పేదల కాలనీల అభివృద్ధి, పట్టాలు వచ్చేంతవరకు పేదల కోసమే సిపిఎం నిరంతరం పోరాటం చేస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి అన్నారు

గురువారం పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీల చేరికల సందర్భంగా జరిగిన సభకు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సారంపల్లి వాసుదేవ రెడ్డి అధ్యక్షతన జరిగింది. బిఆర్ఎస్ నాయకుడు మంద మల్లేశం ఆధ్వర్యంలో హనుమకొండలోని వివిధ కాలనీలకు చెందిన సుమారు 200 కుటుంబాలు చేరగా వారికి పార్టీ కండువా కప్పి సిపిఎం లోకి జిల్లా కార్యదర్శి, కార్యదర్శివర్గ సభ్యులు బొట్ల చక్రపాణి, సారంపల్లి వాసుదేవరెడ్డి, ఎం చుక్కయ్య, టి ఉప్పలయ్యలు ఆహ్వానించారు. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ.... గత ఎనిమిది సంవత్సరాల క్రితం టిఆర్ఎస్ పార్టీ నాయకులు పేదలకు అనేక భ్రమలు కల్పించి టిఆర్ఎస్ లో చేర్పించుకున్నారు. వారి భ్రమలను ఛేదించి సిపిఎం అయితేనే పేదల సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని భావించి తిరిగి సిపిఎంలోకి వీరంతా చేరడం సంతోషమని ఆయన అన్నారు. పాలక పార్టీలు ప్రజలను భ్రామల్లో ఉంచుతూ పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తారని ఆయన అన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుండి పేదలపైన బారాలు మోపుతూ నిరుద్యోగం, పేదరికం, ధరలను అరికట్టడంలో పూర్తిగా విఫలం చెందారని ఆయన మండిపడ్డారు. దేశభక్తి ముసుగులో ప్రభుత్వ సంస్థలని కార్పోరేట్ వ్యక్తులకు అమ్మేస్తున్నారని ఆయన విమర్శించారు. వీటిపై ప్రజల దృష్టిని మలచడం కోసం కులం, మతం పేరుతో వైశ్యామ్యాలు సృష్టిస్తున్నారని ఆయన ఎద్దేవ చేశారు. భారత రాజ్యాంగాన్ని మారుస్తామని బాటంగా ప్రకటించారు. కాబట్టి భారత రాజ్యాంగ మౌలిక సూత్రాలు రక్షించాలన్న ప్రభుత్వ సంస్థలు రక్షణ, పేదల సమస్యల పరిష్కారం కావాలంటే బిజెపిని ఎన్నికల్లో ఓడించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. సిపిఎం పార్టీలో చేరిన వారిలో మంద మల్లేష్ తో పాటు ఒంటెల పాపయ్య, చిట్టి పెల్లి అమృత, మియాపురం తిరుపతి ,మడికంటి రాజు, తోగరి బిక్షపతి, మడాల అనిత, జనగాం యమున, అరిగెల రాజా రాజేశ్వరి,నామోజు లక్ష్మి, కనకం సదానందం, భోగి స్వప్న, అల్లి కళ,పానుగంటి కమల, కడివండి లలిత,ఎండి ఆసిన్ తో పాటు 200 కుటుంబాలు చేరాయి. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వాంకుడోత్ వీరన్న, గౌడుగు వెంకట్, మంద సంపత్ నార్త్ ఏరియా కార్యదర్శి గాదె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కడియం కావ్య కు అరుంధతి మాదిగ కుల సంక్షేమ సంఘం సంపూర్ణ మద్దతు



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

గురువారం కాజిపేట అరుంధతి మాదిగ కుల సంక్షేమ సంఘం అధ్యక్షులు సిలువేరు విజయభాస్కర్ ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి ని కలిసి కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి డా.. కడియం కావ్య కు కాజిపేట అరుంధతి మాదిగ కుల సంక్షేమ సంఘం సంపూర్ణ మద్దతు తెలుపుతూ లేఖ ను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు మాజీ కార్పొరేటర్ గోల్కొండ రాంబాబు,ఉపాధ్యక్షులు భూషపాక శ్రీనివాస్, సల్లూరి నాగేశ్వర్ రావు, కోశాధికారి జెరిపోతుల వెంకటేశ్వర్లు,కార్యదర్శి మాతంగి స్వామి,కాళేశ్వరపు రేణుక, ఏనగందుల, మాలతి, తాటికాయలా ఈశ్వరమ్మ,, నందిపాక శంకర్, కందుకూరి కృష్ణంరాజు, ఎర్ర రాజేష్,చెరుకుపల్లి నాగరాజ్, తదితరులు పాల్గొన్నారు

# మహిళలకు రూ.2500 ఎందుకు ఇవ్వడం లేదు?

**-ఎక్కడ వారికో ఓట్లు వేస్తే సమస్యలు తెలియదు**
**-బీజేపీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర**





**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం రూరల్**

అసెంబ్లీ ఎన్నికల సమయంలో మహిళలకు రూ.2500 ఇస్తామని కాంగ్రెస్ చెప్పిందని పార్లమెంట్ ఎన్నికలు వచ్చినా ఇంత వరకు ఆ నగదు ఇవ్వలేదని బీజేపీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు ప్రశ్నించారు. మరోసారి మోసం చేసేందుకు కాంగ్రెస్ వస్తుందని ఓటర్లు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండల కేంద్రంలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు మాట్లాడారు. మన కోసం.. మన అభివృద్ధి కోసం.. మన భవిష్యత్తు కోసం.. మన ఓటు మన%శీ% వేసుకుందామన్నారు. నాకు ఓటు వేస్తే మోడీకి వేసినట్లే అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో మంచి ఆసుపత్రి, కళాశాల, కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తా అన్నారు. గ్రామ స్థాయిలోనే అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ గడ్డ బిడ్డను.. ఇక్కడే పుట్టి పెరిగా అందుకే ఖమ్మం సమగ్ర అభివృద్ధికి కోసం కృషి చేస్తా అని హామీ ఇచ్చారు. మన సమస్యలు మనకు తెలుస్తాయి.. ఎక్కడి నుంచో వచ్చిన వారికి ఎలా తెలుస్తాయన్నారు. ఓబీసీ నుంచి వచ్చిన ప్రధాన మంత్రి మోడీ రిజర్వేషన్లు తీస్తారనే ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద రావు కోరారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమ బిజెపి ధ్యేయమన్నారు. మీలో ఒకడిని.. 16,18 గంటలు కష్టపడి మీ కోసం పని చేస్తాననీ చెప్పారు. కమలం పువ్వు గుర్తుకే ఓటేయాలి కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు బట్టు నాగరాజు, జనరల్ సెక్రటరీ లంకపల్లి సాగర్, జిల్లా కార్యదర్శి నున్న రవి కిరణ్. ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి కోటపర్తి సుదర్శన్, పార్టీ జిల్లా కార్యదర్శి నకరికంటి వీరభద్రం, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్, పాలేరు అసెంబ్లీ కన్వీనర్ మేక సంతోష్ రెడ్డి, రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి కళ్లెం విజయ రెడ్డి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కూరపాటి సునీల్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ను గెలిపించండి భారత రాజ్యాంగాన్ని రక్షిస్తుంది

**- తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగ జేఏసీ చైర్మన్ కోటూరి మానవతరాయ్**



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి పార్టీని ఓడించి,భారత రాజ్యాంగంలో రిజర్వేషన్లను కాపాడుకుందామని నిరుద్యోగ జేఏసి చైర్మన్ కోటూరి మానవతరాయ్ పిలుపునిచ్చారు, గురువారం ఉదయం హనుమకొండ ప్రెస్ క్లబ్ లో జరిగిన తెలంగాణ నిరుద్యోగ జేఏసి, కాకతీయ యూనివర్సిటీ జేఏసి, ఓయూ జేఏసి సంయుక్తంగా జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తానని భర్తీ చేయకుండా నిరుద్యోగులను మోసం చేసిన ప్రధాని మోడీ,బిజెపిలను ఓడించి తీరుతామని హెచ్చరించారు, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న సుమారు 30 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయకుండా నిరుద్యోగ సమస్యను పెంచి పోషిస్తున్న బిజెపి పార్టీకి ఓటమి తప్పదు అన్నారు,ప్రభుత్వ రంగ సంస్థలు అన్నింటిని ఒక్కొక్కటిగా అమ్మి వేస్తూ ఆ సంస్థల్లో ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనారిటీల ఉద్యోగాలను ఎత్తివేస్తూ, పరోక్షంగా రాజ్యాంగంలో రిజర్వేషన్లను ఎత్తివేసే బిజెపి పార్టీ కుట్రలు తిప్పి కొట్టాలన్నారు, కాంగ్రెస్ పార్టీ వర్గీకరణ కట్టుబడి ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గీకరణ కోసం సుప్రీంకోర్టులో కొట్లాడుతుంటే, అధికారంలో ఉన్న బిజెపి వర్గీకరణ చేయకుండా మాదిగలను నయవంచన చేస్తుందని తెలిపారు, ఇప్పుడు దళితులంత ఐక్యమై కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోకుంటే బీజేపీ వర్గీకరణ సంగతి పక్కన పడేసి రిజర్వేషన్లు ఎత్తివేసే ప్రమాదం ఉందని వరంగల్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి కడియం కావ్యను గెలిపించుకోవాలని కోరారు, అంబేద్కర్ చెప్పినట్టు,కుల పునాదుల మీద గాని మత పునాదుల మీద గాని ఒక జాతిని,నీతిని నిర్మించలేమని సూక్తిని అందరు పాటించి పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగ జేఏసి నాయకులు,కేయూ జేఏసి వైస్ చైర్మన్ డాక్టర్ మేడారపు సుధాకర్,కేయూ జేఏసీ అధ్యక్షులు అంగోత్ వినోద్ నాయక్, కేయు జేఏసి నాయకులు తాళ్లపల్లి నరేష్, భూక్యా రమేష్ నాయక్, మహ్మద్ మహబూబ్ పాషా,మాలోతు వెంకన్న గుండేటి సుమన్, సంపత్,బానోత్ సునీల్ నాయక్,నిరుద్యోగ జేఏసి నాయకులు తిరుపతి నాయక్, అజ్మీరా వెంకట్, సోమరాజు, నాగరాజు,రాజు, అరుణ్, కోడం సాయిరాం, రవిరాథోడ్, ప్రశాంత్, శ్రీనివాస్,అఖిల్,ఎండీ అజీజ్, ఎండీ కరీమ్, రాందాస్, నవీన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# సిరంగి సంతోష్ కుమార్ కుటుంబానికి సానుభూతి తెలియజేసి టి రాజేశ్వరరావు



**తరంగాలు /సంగెం**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ తల్లి సిరంగి యాదలక్ష్మి స్వర్గస్తులైన విషయం తెలుసుకొని వారి నివాసంలో బిజెపి మాజీ ఎమ్మెల్యే, మాజీ మెయర్ డాక్టర్ తఖ్కలపెల్లి రాజేశ్వరరావు కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు వరంగల్ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు దోంతి దేవేంధర్ రేడ్డి రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు సీర్పుర్ నియోజకవర్గం ప్రభారి నాగ పురి రాజమౌళి గౌడ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హుస్నాబాద్ నియోజకవర్గ ప్రబారి గుజ్జ సత్య నారాయణ రావు పరకాల మాజీ సర్పంచ్ సిరంగి సతీష్ పరకాల పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి కిసాన్ మోర్చ హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి రవింధర్ యాదవ్ వరంగల్ జిల్లా కార్యదర్శి మొలుగూరి శ్రీనివాస్ ఛౌకీధార్ రాజేశ్వర్ సంగెం మండల ప్రధాన కార్యదర్శులు కీసరీ వీరయ్య బూక్య వెంకన్న గోనె ముకుందాం బాధవతు రాజన్ గుగులోతు సారయ్య గుగులోతు రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించాలి

**-హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

మే 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓపీవోలు పోలింగ్ ను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం పరిధిలోని 254మంది ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, ఓపివోలకు ఎన్నికల నిర్వహణకు సంబంధించి రెండో విడత శిక్షణ కార్యక్రమం కొనసాగుతుండగా జిల్లా కలెక్టర్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా పీవో, ఏపీవో, ఓపివోలను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ స్థానానికి మూడు బ్యాలెట్ యూనిట్లు ఉంటాయని అన్నారు. ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు పివోలు,ఏపీవోలు, ఓపివోలు కృషి చేయాలన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ల కోసం పోలింగ్ కేంద్రాల వద్ద తాగునీరు, షేడ్ నెట్, ఇతర సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. వేసవి దృష్ట్యా పిఓలు, ఏపీవోలు, ఓపివోలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా శిక్షణ కార్యక్రమం గురించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ శంకర్ కుమార్, పరకాల, గీసుకొండ తహసిల్దార్లు భాస్కర్, రియాజుద్దీన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కడియం కావ్యకు మద్దతు ఇస్తాం. భారి మెజారిటితో గెలుపిస్తాం...

**-మంద కృష్ణ మాదిగ సోదరుడు మంద కోర్నెల్ మాదిగ..**



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

హన్మకొండ నయీం నగర్ లోని ఫుడ్ అండ్ ఫైర్ హాల్ లో వరంగల్ కాంగ్రెస్ పార్టీ ఆటో కార్మికుల పరిచయ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య మంద కృష్ణ మాదిగ సోదరుడు మంద కోర్నెలు హాజరైనారు. ఈ సందర్భంగా మంద కృష్ణ మాదిగ సోదరుడు మంద కోర్నెలు మాట్లాడుతూ అరూరి రమేష్ పెద్ద భుకబ్జాదారుడు ఈ విషయం తెలంగాణా ప్రజలందరికి తెలుసునని,హంటర్ రోడ్ లో విశాల మార్ట్ దగ్గర ఉన్న స్థలాన్ని ఆక్రమించుకున్నాడని,ప్రజలు నిలదీస్తే హరిగోసలు పెట్టిండు నిలదీస్తే కేసులు పెట్టిండు. అందుకే మొన్న జరిగినటువంటి ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పారు. మళ్ళీ ఏ మొఖం తో ఈ పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తరపున నిలబడ్డ ఈ భుకబ్జాదారుడుకి ఏవిధంగా పార్లమెంట్ టికెట్ ఇచ్చారో భారతీయ జనతా పార్టీ ఆలోచించాలన్నారు. మా అన్న మంద కృష్ణ మాదిగ రెండు సార్లు ఓడిపోయినా ప్రజల పక్షాన పోరాటం చేసే వ్యక్తీ భూకబ్జా దారుడిడైనా అరూరి రమేష్ కు ఎందుకు మద్దతు ఇస్తున్నాడో అర్థం కావడం లేదని అన్నాడు. నీతిగా ఉండి ప్రజలకు సేవ చేసే డాక్టర్ అంటే నాకు గౌరవం నిత్యం ప్రజల్లో ఉండి ప్రజల పక్షాన పోరాటం చేసే డాక్టర్ కడియం కావ్యకు ఒటేద్దామా లేదా మన భూములను మింగిన అరూరి రమేష్ కు ఒటేద్దామా ? ప్రజలు ఒకసారి ఆలోచించాలి అని అన్నారు. కడియం కావ్యకు మేము ఎప్పుడు అండగా ఉంటాం ఈ ఎన్నికల్లో డాక్టర్ కడియం కావ్య ని భారి మెజరిటితో గెలుపించుకుంటామని అన్నారు.

# నామ అమాయకుడు ,కేసీఆర్ మాయలోపడ్డాడు

-రేవంత్ రెడ్డిని అరెస్టు చేస్తే బీజేపీకి పుట్టగతులువుండవ్
-అదానీ,అంబానీల కోసమే మోడీ పాలన
-బిజెపి,బిఆర్ఎస్ ను ఓడించండి
-సిపిఐ నేత నారాయణ
-ఎర్ర జెండా స్ఫూర్తితోనే అభివృద్ధి
-వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల
-బిజెపితో బిఆర్ఎస్ పొత్తు పరోక్షం కాదు ప్రత్యక్షమే







**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**

బిఆర్ఎస్,బిజెపి మాటలను నమ్మే స్థితిలో జనంలేరని ,బీఆర్ యస్ కు కాలంచెల్లిందని సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ దుయ్యబట్టారు.గురువారం ఖమ్మం యస్ ఆర్ గార్డెన్స్ లో జరిగిన సిపిఐ ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో నారాయణ పాల్గొని ప్రసంగిస్తూ కేంద్రంలోని మోడీ ,రాష్ట్రాల్లోని బీఆర్ యస్ విధానాలపై తనదైన శైలిలో విమర్శలు గుప్పించారు.బీఆర్ యస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పట్ల జాలి చూపిస్తూనే ఆయన కేసీఆర్ మాయలో పడ్డాడని నవ్వులు పూయించారు.ఇప్పటికే ఇద్దరు ప్రతిపక్ష పార్టీల ముఖ్యమంత్రులను జైళ్లలో పెట్టిన కేంద్రం తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని అరెస్ట్ చేయాలనీ చూస్తుందని అదే జరిగితే బీజేపీకి పుట్టగతులు ఉండవని నారాయణ హెచ్చరించారు. మోడీ దత్త పుత్రులైనా అంబానీ, అదానీలతో పాటు 29 మంది కార్పొరేట్ శక్తుల కోసమే పాలన సాగిస్తున్నారని రూ. 14 లక్షల కోట్లు ఎగవేసిన వీరిని మోడీ ప్రభుత్వం కాపాడుతుందని సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ తెలిపారు. ప్రధాని మోడీ తనకు కుటుంబం లేదు, అవినీతి చేయను అంటున్నారని కానీ దత్తపుత్రులంతా అవినీతిపరులేనని ఇందులో ఆరుగురు మోడీ పేరుతోనే ఉండడం గమనార్హమన్నారు. ఖమ్మం పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజక వర్గాల నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు తరలివచ్చారు. సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు అధ్యక్షతన జరిగిన సభలో నారాయణ మాట్లాడుతూ మోడీ మాటలు భవిష్యత్తు ప్రమాదానికి అద్దం పడుతున్నాయని మోడీ తీరును ప్రగతిశీల కాముకులు, మాజీ న్యాయమూర్తులు, ఉన్నతాధికారులు తప్పుబడుతున్నారని మోడీ కోరుతున్న 400 సీట్లు ఇస్తే రాజ్యాంగంలో మార్పులు జరుగుతాయని ఇక ప్రజాస్వామ్యం ఉండదని హిట్లర్ పాలన కొనసాగుతుందన్నారు. మోడీ దిగజారుడు వ్యాఖ్యలు ఆయన ఓటమి తెలియజేస్తున్నాయని హిందువుల మంగళ సూత్రాలు ముస్లింలకు పంచుతారన్న వ్యాఖ్యలు ఆయన భయాన్ని తెలియజేస్తున్నాయని నారాయణ అన్నారు . మంగళసూత్రాలపై నమ్మకం లేని వ్యక్తి మంగళసూత్రాల గొప్పతనాన్ని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కుటుంబాన్ని మోసం చేసిన వాడు దేశాన్ని మోసం చేస్తారని ఆయన తెలిపారు. మోడీ కుటుంబాన్ని మోసం చేశారని ఇక దేశాన్ని మోసం చేసే కుట్రకు తెరలేపారన్నారు. తమకు ఇష్టమైన వారు ఏ తప్పు చేసిన బిజెపి మాట్లాడదని జగన్ లక్షల కోట్లు దోచుకుని పదేళ్లుగా బెయిల్ పై ఉన్న బిజెపికి దత్త పుత్రుడు కాబట్టి పట్టించుకోవడం లేదన్నారు. ఉత్తరాదిన బిజెపికి సీట్లు తగ్గుతున్నాయని అధికారంలోకి రావడం కల్లేనన్నారు. యేటా రెండు కోట్ల చొప్పున 20 కోట్ల ఉద్యోగాలు కల్పించాల్సిన బిజెపి ఆ పని చేయలేదని ఆర్థిక మంత్రి ప్రకటన ప్రకారం 1.75 కోట్ల ఉద్యోగాలకు అవకాశం కల్పించారన్నారు.కానీ అందులో వాస్తవం లేదన్నారు. పబ్లిక్ సెక్టార్ను విక్రయిస్తూ కోట్లాది ఉద్యోగాలను ఊడగొడుతున్నారని నారాయణ తెలిపారు. 29 మంది రూ. 14 లక్షల కోట్లు ఎగవేస్తే అందులో 25 మంది గుజరాతీయులేనని ఆయన ఆరోపించారు. సామాన్యులు వినియోగించే చెప్పుల పైన పన్నును ఐదు నుంచి 18 శాతం పెంచిన బిజెపి కార్పొరేట్ పన్నును మాత్రం 33 నుంచి 27 శాతానికి తగ్గించిందన్నారు. లక్షల కోట్లు ఎగవేసిన 29 మందిలో ఒక్క ముస్లింమైన ఉన్నారా అని నారాయణ ప్రశ్నించారు. బిఆర్ఎస్ఈ ఊగిసలాటని బిజెపిది భయాందోళన అని ఒక్క ఓటుతో రెండు పార్టీలకు బుద్ధి చెప్పాలని నారాయణ పిలుపునిచ్చారు.

**ఎర్ర జెండాలే నాకు స్ఫూర్తి : తుమ్మల**

ఎర్రజెండాల స్ఫూర్తితోనే రాజకీయాలు ప్రారంభించానని ఆ స్ఫూర్తితోనే బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నానని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సదస్సులో మాట్లాడుతూ సిపిఐ, సిపిఎంతో నాది సుదీర్ఘ రాజకీయ ప్రయాణమని జాతీయ రాజకీయాల దృష్ట్యా అప్పుడప్పుడు కాస్త దూరమైనా కమ్యూనిస్టులతో చెలిమి మాత్రం కొనసాగుతుందని తుమ్మల తెలిపారు. ఖమ్మంజిల్లాలో ఎర్రజెండాల రెప రెపల వెనక అనేక మంది త్యాగాలు ఉన్నాయని బడుగు, బలహీన వర్గాల కోసం ఆస్తులను అమ్మి కమ్యూనిస్టులు సేవ చేశారన్నారు. రజక్అలాంటి వ్యక్తుల సేవతో పేదల గుండెల్లో ఎర్రజెండా నిలిచిపోయిందని కమ్యూనిస్టులు కలిసి ఉన్న లేకున్నా జిల్లా అభివృద్ధిని మాత్రం ఆపలేదన్నారు. ఇండ్లు, ఇండ్ల స్థలాలు, మంచినీరు కోసమే ఎర్ర జెండా పోరాటం చేసిందని ఇప్పుడా బాధ్యతను తాను తీసుకుని పేదల కోసం ఈ అధికారాన్ని ఉపయోగపెడతామన్నారు. ఇండియా కూటమిలో సిపిఐ, సిపిఎంలు కలిసి పని చేస్తున్నాయని ఖమ్మంజిల్లాలో కూటమి ఘన విజయం సాధిస్తుందని మతతత్వ బిజెపిని ఓడించేందుకు కలిసి రావాలని ప్రతి ఓటు చేతి గుర్తుకు వేసేలా కమ్యూనిస్టు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. గోదావరి జలాలతో ఖమ్మంజిల్లా సస్యశ్యామలం కావాలంటే పెద్ద మెజార్టీతో పార్లమెంటుఅభ్యర్థిని గెలిపించాలన్నారు. తుమ్మల కాంగ్రెస్ వామపక్షాల ఐక్యత వర్ధిలాలి అంటూ నినాదించారు.

**పొత్తు పరోక్షం కాదు ప్రత్యక్షమే : పొంగులేటి**

బిజెపితో బిఆర్ఎస్ పొత్తు పరోక్షం కాదు ప్రత్యక్షమేనని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. కేసిఆర్ మాటలు దీనిని రుజువు చేస్తున్నాయని కేంద్రంలో నామ మంత్రి అవుతారంటే బిజెపితో పొత్తు లేకుండా ఎలా సాధ్యమని పొంగులేటి ప్రశ్నించారు. సిపిఐ పార్లమెంటరీ స్థాయి సదస్సులో వంగులేటి మాట్లాడుతూ మార్పు కోసం శాసనసభ ఎన్నికల్లో సిపిఐ, కాంగ్రెస్ కలిసి పనిచేసి రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చుకున్నామని అదే రీతిలో కేంద్రంలో ఇందిరమ్మ రాజ్యం కోసం మరోమారు కలిసి పని చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ సెక్యూలర్ పార్టీ అని కమ్యూనిస్టులు ఏమి కోరుకుంటున్నారో కాంగ్రెస్ అధికారం వస్తే అదే చేస్తుందని పొంగులేటి తెలిపారు.

**అక్షింతలు ఇచ్చి అధికారాన్ని కొట్టేయాలని చూస్తున్న బీజేపీ**

దేశ భవితవ్యాన్ని విదేశాలకు తాకట్టు పెడుతున్న బిజెపి రామున్ని రాజకీయాల్లోకి తీసుకు వచ్చిందని మనకు అక్షింతలు ఇచ్చి అధికారాన్ని కొట్టేయాలని ప్రయత్నిస్తుందని పొంగులేటి తెలిపారు. బిజెపిని ఓడించక పోతే దేశానికి ప్రమాదమన్నారు. ఇక 2019లో సారు కారు పదహారు అంటూ కేసిఆర్ ప్రచారానికి తెలంగాణ ప్రజలు కర్రుకాచి వాతపెట్టారని ఇప్పుడు మరోసారి వాతలు తప్పవన్నారు. రూ.1.50 లక్షల కోట్లు దోచుకుని దాని నుంచి బయటపడేందుకు రాత్రిపూట చర్చలు జరుపుతున్నారని బిఆర్ఎస్ ను పొంగులేటి విమర్శించారు. అక్రమాలు బయటపడుతున్నాయని విద్యుత్ శాఖ, నీటిపారుదల, ధరణి ద్వారా దోచుకున్న సొమ్ము బయటపడక తప్పదన్నారు. తెలంగాణలో 17కు 17 స్థానాలు సెక్యూలర్ కూటమి గెలుస్తుందని బిఆర్ఎస్, బిజెపిలను చిత్తు చిత్తుగా ఓడించాలన్నారు.

**ఉద్యమ ఖిల్లాలో కూటమికి ఎదురు లేదు : కూనంనేని**

ఉమ్యమ ఖిల్లాలో ఇండియా కూటమికి ఎదురు లేదని అపూర్వ విజయాన్ని సొంతం చేసుకుంటుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి,కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. ఖమ్మం జిల్లా అంటే కమ్యూనిస్టుల కంచుకోట అని ఆయన ఉద్ఘాటించారు . జాతీయ రాజకీయాల దృష్ట్యా కాంగ్రెస్ను బలపరుస్తున్నామని దేశం కోసం కమ్యూనిస్టులు అనేక త్యాగాలు చేశారని ఈ పొత్తు కూడా త్యాగం లాంటిదేనన్నారు. దేశ ప్రయోజనాల దృష్ట్యా బిజెపిని ఓడించేందుకు కూటమి అభ్యర్థులను గెలిపించాలన్నారు. కమ్యూనిస్టులకు మోసం, దగా తెలియదని కూనంనేని తెలిపారు. మోడీ ఏ ప్రధాన మంత్రి మాట్లాడని విధంగా నికృష్టంగా మాట్లాడుతున్నారని ఆయనకు రాజ్యాంగంపై గౌరవం లేదన్నారు. హిందువుల మధ్య కూడా ఘర్షణలు జరిగిన చరిత్రలు ఉన్నాయి కానీ స్వాతంత్ర్య అనంతరం హిందు, ముస్లింల మధ్య ఘర్షణ జరగలేదని ఆయన తెలిపారు. బిజెపిలో భయం మొదలైందని అందుకే ముస్లింలపై, క్రిస్టియన్లపై దాడులకు తెగబడుతుందన్నారు.

**కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి మాట్లాడుతూ** నేను పక్కా లోకల్ అని మా నాన్నది చేగొమ్మ గ్రామమని నేను ఖమ్మంలో నామ నాగేశ్వరరావు ఇంటి పక్కనే ఉంటానని మా అత్తగారిది పిండిప్రోలు అని ఆయన తెలిపారు. బిజెపికి ఓటు వేస్తే రూ. 65 పెట్రోలు రూ.110, రూ.400 గ్యాస్ రూ.1100లకు పెరిగిందన్నారు. రెండు కోట్ల ఉద్యోగాలు ఇవ్వలేని బిజెపి ఇప్పుడు రాముని నినాదాన్ని అందుకుందన్నారు. సెక్యూలర్ శక్తులను బలపర్చి తనకు ఓటువేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈసమావేశంలో సిపిఐ ఖమ్మంజిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా, రాష్ట్ర నాయకులు మహ్మద్ మౌలానా, దండి సురేష్, జమ్ముల జితేందర్రెడ్డి, యర్రా బాబు. ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు,సిద్ధినేని కర్ణకుమార్, ముత్యాల విశ్వనాథం, నరాటి ప్రసాద్, సలీం తదితరులు పాల్గొన్నారు.

# మలబద్ధకం ప్రాణాంతం కావొచ్చు తస్మాత్ జాగ్రత్త

**-ప్రముఖ కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంటిరాలజిస్ట్ డాక్టర్ ఎమ్. మణిశేఖరన్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**

మలక్ పేట్ యశోద హాస్పిటల్,డాక్టర్ ఎం మణిసేకరన్ ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. డాక్టర్ ఎన్.మణిశేకరన్ మాట్లాడుతూ

మలద్వారం బైటికి చొచ్చుకొచ్చి ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఓ వృద్ధుడి ప్రాణాలు కాపాడిన యశోదాఆసుపత్రనీ, వైద్యబృందం చాలా కష్టపడి ప్రాణిని రక్షించాలని వివరించారు.ఖమ్మం నగరంలో స్థానిక ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రముఖ కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంటిరాలజిస్ట్ మలక్ పేట్ హైదరాబాద్ యశోద హాస్పిటల్స్ డాక్టర్ ఎమ్. మణిశేఖరన్ మాట్లాడుతూ తీవ్రమైన మరియు దీర్ఘకాలిక మలబద్ధకం మల ద్వారానికి సంబంధించిన అనేక రకాలైన తీవ్రమైన సమస్యల్ని కలగజేయవచ్చు , గుండెపోటు , కార్డియాక్ అరెస్ట్ లాంటి తీవ్రమైన అనారోగ్య సమస్యలకు దారి తీయవచ్చు అని అన్నారు . కొన్ని పరిస్థితుల్లో కేవలం తీవ్రమైన , దీర్ఘకాలికమైన మలబద్ధకం వల్ల తలెత్తే ప్రాణాంతకమైన అనారోగ్య సమస్యలవల్ల రోగి ప్రాణం పోయే పరిస్థితికూడా తలెత్తచ్చు . నడుము , వీత్తి కడుపు , జననాంగం ప్రాంతాల్లో పట్టేసినట్టుగా ఉండడం , నొప్పి కలగడం , మల విసర్జన సమయంలో తీవ్రమైన అసౌకర్యం కలగడం , నొప్పి కలగడం మలబద్ధకం సాధారణమైన లక్షణాలు . మలబద్ధకానికి సకాలంలో సరైన పరిష్కారం కనుగొనకపోతే మలంలో ఉన్న హానికరమైన బ్యాక్టీరియా , విషపదార్థాలు తిరిగి రక్తంలోకి చేరే ప్రమాదం ఉంటుందని తెలిపారు . దానివల్ల సెప్టిసిమియా అనే శరీరం మొత్తం ఇన్ ఫెక్షన్ వ్యాపించి , విషతుల్యమయ్యే పరిస్థితి తలెత్తవచ్చు . మలద్వారం బైటికి చొచ్చుకురావడం వాయడం , విపరీతంగా రక్తం , చీము కారడం , మూత్ర విసర్జన స్తంభించిపోవడం లాంటి ప్రమాదకరమైన పరిస్థితులకు మలబద్ధకం దారి తీయవచ్చు . ఇలాంటి క్లిష్టమైన పరిస్థితుల్లో రోగిని వెంటనే ఆసుపత్రిలో చేర్చి ఆగమేఘాల మీద శస్త్ర చికిత్స చేయాల్సిన పరిస్థితి కూడా రావొచ్చని అన్నారు . ఒక్కోసారి ఇలాంటి పరిస్థితి ప్రాణాంతకం కూడా కావచ్చు . మలబద్ధకం సమస్యతో బాధపడేవాళ్లు తరచూ గట్టిగా , పిట్టం కట్టినట్టుగా ఉండే మలాన్ని విసర్జించడానికి నానా అవస్థలు పడతారు . మల విసర్జన సమయంలో మల ద్వారం చివళ్లు పగిలి తరచూ రక్తం కారుతుంటుంది మలబద్ధకంతో బాధపడేవారిలో ఎక్కువమంది వంగడానికి , కూర్చోవడానికి , నడవడానికి లేదా లైంగిక సంపర్కానికి కూడా ఇబ్బంది పడుతూ ఉంటారు వయసుతో నిమిత్తం లేకుండా ఈ సమస్య ఎవరికైనా రావచ్చు . కొన్ని అధ్యయనాల ప్రకారం నూటికి 16 శాతం మంది పెద్దలు మలబద్ధకం లక్షణాలు , సమస్యలతో బాధపడుతున్నారని తేలింది .60 సంవత్సరాలకు పైబడిన వృద్ధుల్లో మూడింట రెండు వంతుల మంది ఈ సమస్యతో బాధపడుతున్నారని అధ్యయనాలు చెబుతున్నాయి అని అన్నారు . దీర్ఘకాలంగా మలబద్ధకం సమస్యతో బాధపడుతున్నవారిలో 30 నుండి 67 శాతం మందికి మలద్వారం బైటికి చొచ్చుకొస్తుంది మల విసర్జన సమయంలో పెద్దప్రేగు టిష్యూ బైటికి చొచ్చుకొచ్చి తిరిగి లోపలికి వెళ్లకుండా అలాగే బైటే ఉండిపోతుంది . దీనివల్ల మల విసర్జన మరింత కష్టతరం అవుతుంది . సకాలంలో సరైన చికిత్స తీసుకోకపోతే బైటికి చొచ్చుకొచ్చిన మలద్వారం టిష్యూ శ్రీణించడం , కణజాలం చచ్చుబడిపోవడం , సరైన రక్త ప్రసరణ లేక కుళ్లిపోవడం లాంటి తీవ్రమైన సమస్యలు తలెత్తుతాయి . వైద్య పరిభాషలో దీన్ని గ్యాంగ్రేన్ అంటారు . దీనికి అత్యవసర శస్త్రచికిత్స చాలా అవసరం అని పేర్కొన్నారు . మలబద్ధకంతో బాధపడేవారు పేగు టిష్యూ బైటికి చొచ్చుకొస్తున్నట్టు అనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి . మల విసర్జన సమయంలో మల ద్వారం చిట్లి రక్తస్రావం కావడం , తరచూ ఆకస్మికంగా తీవ్రమైన కడుపునొప్పి రావడం , ఊహించని రీతిలో శరీరం బరువు తగ్గిపోవడం , గ్యాస్ , జ్వరం , వాంతులు , వెన్నునొప్పి , మలద్వారం వాపు , మూత్ర విసర్జన స్తంభించిపోవడం లాంటి లక్షణాలను గమనించగానే రోగి వెంటనే సరైన వైద్యుడిని సంప్రదించడం చాలా అవసరం ఉందన్నారు . మలద్వారం వాచిపోయి విపరీతంగా రక్తస్రావం అవుతూ , మూత్ర విసర్జన పూర్తిగా స్తంభించిపోయిన 60 సంవత్సరాల వృద్ధుడిని అతని బంధువులు హైదరాబాద్ మలక్ పేటలోని యశోదా ఆసుపత్రికి తీసుకొచ్చారు . ఆ రోగి దీర్ఘకాలంగా మలబద్ధకం సమస్యతో బాధపడుతున్నాడు . 4 నెలలుగా మలద్వారం బైటికి చొచ్చుకొచ్చి వాచిపోయి రక్తస్రావం అవుతున్న స్థితిలో తను విపరీతంగా బరువు తగ్గిపోయాడు ఆసుపత్రికి వచ్చేనాటికి 3 రోజులనుండి బైటికి చొచ్చుకొచ్చిన మల ద్వారం వల్ల తీవ్రమైన నొప్పిని అనుభవిస్తూ మల విసర్జన చేయలేకపోతున్నాడు . ప్రేగులో మలం పెద్దఎత్తున పేరుకుపోయి మూత్రాశయాన్ని నొక్కేయడంతో మూత్ర విసర్జన కూడా స్తంభించిపోయింది . వైద్య పరీక్షల్లో ఆ రోగికి మలద్వారం తీవ్రస్థాయిలో బైటికి చొచ్చుకొచ్చి వాచినట్టుగా తేలింది . దాదాపు 15 సెంటీమీటర్ల మేర బైటికి చొచ్చుకొచ్చిన మలద్వారం విపరీతంగా వాచిపోయి తీవ్రస్థాయిలో మంటపుడుతోంది మల విసర్జన చేయలేని స్థితిలో లోపల పేగులో పెద్ద ఎత్తున మలం పేరుకుపోవడంవల్ల మూత్రాశయం బాగా ఒత్తుకుపోయి అతనికి మూత్ర విసర్జన కూడా స్తంభించిపోయింది . అలాంటి స్థితిలో యశోదా ఆసుపత్రి వైద్య బృందం తో ప్రముఖ కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంటిరాలజిస్ట్ డాక్టర్ ఎమ్.మణిశేఖరన్ అత్యవసర శస్త్ర చికిత్స చేసి , బైటికి చొచ్చుకొచ్చిన మల ద్వారాన్ని కత్తిరించి , కుట్లువేసి రోగి ప్రాణాలను కాపాడారు . యూరాలజిస్ట్ సిస్టోస్కోపీ చేసి బైటికి చొచ్చుకొచ్చిన మల ద్వారం స్థితిని పరిశీలించారు వారం రోజుల తర్వాత ల్యాప్రోస్కోపిక్ విధానంలో మెష్ రెక్టోపెక్సీ చేశారు తర్వాత 3 నెలలపాటు రోగిని పరిశీలించిన వైద్యులు తర్వాత థెరిచ్ వైర్ ని తొలగించారు ఆ తర్వాత రోగి ఎలాంటి అనారోగ్యపరమైన సమస్యలూ లేకుండా మల బద్ధకం సమస్యనుండి , మూత్ర విసర్జన స్తంభన సమస్యనుండి పూర్తిగా కోలుకున్నాడు అని తెలిపారు నిపుణులైన యశోదా ఆసుపత్రి వైద్య బృందం సాధిస్తున్న అద్భుతమైన విజయాలకు , యశోదా ఆసుపత్రి అందిస్తున్న అంతర్జాతీయ స్థాయి అత్యాధునికమైన వైద్య సేవలకు ఈ కేసు కూడా మరో చక్కటి ఉదాహరణ అని అన్నారు . హైదరాబాద్ మలక్ పేట యశోదా ఆసుపత్రిలో మాత్రమే కాక యశోదా అసుపత్రి అన్ని శాఖల్లోనూ అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని , నిపుణులైన యశోదా వైద్య బృందం ద్వారా అత్యంత క్లిష్టతరమైన జబ్బులు , వ్యాధులకు కూడా చికిత్స జరుగుతోందని డైరెక్టర్ గోరుకంటి పవన్ , యూనిట్ హెడ్ కె. శ్రీనివాసరెడ్డి , శ్రీనివాస్ చిదుర తెలిపారు . మరిన్ని వివరాలకోసం ఈ క్రింది నెంబర్లను ( ఎ.వాసుకిరణ్ రెడ్డిని )9705771230 / 9949998378 సంప్రదించగలరని అన్నారు . ఈ కార్యక్రమంలో పేషంట్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.



# సిద్దు జొన్నలగడ్డతో బుట్ట బొమ్మ రొమాన్స్

అగ్ర కథానాయిక పూజాహెగ్డేకు గత కొంతకాలంగా అదృష్టం కలిసి రావడం లేదు. వరుస పరాజయాలతో ఈ భామ కెరీర్ సాగుతున్నది. ప్రస్తుతం సినిమాలకు కాస్త బ్రేక్‌నిచ్చి కుటుంబ సభ్యులతో విరామ సమయాల్ని గడుపుతున్నది. తాజా సమాచారం ప్రకారం తెలుగు ఇండస్టీ నుంచి ఈ అమ్మడు ఓ గుడ్‌న్యూస్‌ను అందుకున్నట్లు తెలిసింది. వివరాల్లోకి వెళితే..టిల్లు, టిల్లు స్వేర్ చిత్రాలు యువతరంలో మంచి ఆదరణ దక్కించుకున్నాయి. టిల్లు పాత్రలో హీరో సిద్ధు జొన్నలగడ్డ తనదైన మేనరిజమ్స్, హైదరాబాదీ కామెడీతో ఆకట్టుకున్నారు. ఈ రెండు చిత్రాలకు కొనసాగింపుగా 'టిల్లు క్యూబ్' తెరకెక్కబోతున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ సినిమా స్క్రిప్ట్‌ను సిద్ధం చేసే పనిలో ఉన్నారు హీరో సిద్ధు జొన్నలగడ్డ. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాలో కథానాయికగా పూజాహెగ్డేను ఎంపిక చేసినట్లు తెలిసింది. డీజే టిల్లు, టిల్లు స్వేర్ చిత్రాల్లో కథానాయిక పాత్రలకు చాలా ప్రాధాన్యత ఉన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మూడో భాగంలో పూజహెగ్డేను కథానాయికగా తీసుకోబోతున్నారని వార్తలొస్తున్నాయి. అయితే ఈ వార్తలో నిజమెంతో తెలియాలంటే చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సిందే.




# హరిహరవీరమల్లు టీజర్ విడుదల

## క్రిష్ స్థానంలో జ్యోతికృష్ణ డైరెక్షన్

పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తున్న చిత్రం 'హరిహర వీరమల్లు' తొలిసారి నటిస్తున్న పాన్ ఇండియా పీరియాడిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ఇది. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో ఈ చిత్రం మొదలైంది. మెగా సూర్య ప్రొడక్షన్స్‌పై ఏఎమ్ రత్నం నిర్మాతగా ఈ చిత్రం ఇప్పటికే 50 శాతం చిత్రీకరణ పూర్తి చేసుకుంది. సినిమా ప్రారంభమై దాదాపు మూడేళ్లు కావొస్తున్నా... ఇంకా ఓ కొలిక్కి రాలేదు. కారణం పవన్ జనసేన పార్టీ పనుల్లో నిమగ్నం కావడం, ప్రచారంలో బిజీ కావడం. దర్శకుడు క్రిష్ మాత్రం మూడేళ్ల ఇదే ప్రాజెక్ట్ మీద ఉన్నారు. ఇంకా లేట్ అవుతున్న నేపథ్యంలో ఆ గ్యాప్‌లో క్రిష్ అనుష్కాశెట్టితో ఓ సినిమా మొదలుపెట్టారు. తాజాగా గురువారం 'ధర్మం కోసం యుద్ధం - 2024' అనే ట్యాగ్‌లైన్‌తో 'హరిహర వీరమల్లు' చిత్రం అప్‌డేట్ ఇస్తూ పవర్‌ఫుల్ టీజర్‌ను విడుదల చేశారు. తాజా పోస్టర్‌లో చిన్న మార్పు కనిపించింది. దర్శకుడు క్రిష్ జాగర్లమూడి పక్కన మరో దర్శకుడి పేరు వచ్చి చేరింది. ఎ.ఎం రత్నం తనయుడు జ్యోతి కృష్ణ పేరు దర్శకత్వ విభాగంలో చేరింది. దీనిపై నిర్మాణ సంస్థ క్లారిటీ కూడా ఇచ్చింది. 'ఎనక్కు 20 ఉనక్కు 18', 'నీ మనసు నాకు తెలుసు', 'ఆక్సిజన్' వంటి చిత్రాలను తెరకెక్కించిన జ్యోతికృష్ణ పలు చిత్రాలకు రచయితగా కూడా పనిచేశారు. 'ఆ అనుభవంతో ఆయన 'హరిహర వీరమల్లు' చిత్రం మిగతా షూటింగ్‌ను, నిర్మాణానంతర కార్యక్రమాలను క్రిష్ పర్యవేక్షణలో పూర్తి చేస్తారని పేర్కొన్నారు. అంతే కాదు ఈ ఏడాది చివర్లో సినిమాను విడుదల చేస్తామని కూడా ప్రకటించారు. క్రిష్ మరో సినిమాతో బిజీగా ఉండటం వల్ల ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. క్రిష్ పర్యవేక్షణలో జ్యోతికృష్ణ మిగతా భాగాన్ని ఏ విధంగా తెరకెక్కిస్తాడనే చర్చ మొదలైంది ఇప్పుడు. నిధీ అగర్వాల్ కథానాయికగా, బాబీ దేవోల్ ప్రతినాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రానికి ఎం.ఎం.కీరవాణి సంగీతం అందిస్తున్నారు.

# పొలిమేర 2 హీరోయిన్?కు అత్యున్నత పురస్కారం.


ఇప్పుడు తెలుగమ్మాయిలు ఇండస్ట్రీలో సత్తా చాటుతున్నారు. వైవిధ్యమైన పాత్రలలో అద్భుతమైన నటనతో ప్రేక్షకులను కట్టిపడేస్తున్నారు. ఇప్పటికే బేబీ సినిమాతో వైష్ణవి చైతన్య కథానాయికగా మెప్పించింది. ఇక ఇప్పుడు మరో తెలుగమ్మాయి కెరీర్ ప్రారంభంలోనే తన నటనకు అత్యున్నత పురస్కారం అందుకుంది. ఇప్పుడు టాలీవుడ్ ఇండస్ట్రీలో సినీ విమర్శకుల ప్రశంసలు అందుకుంది కామాక్షి భాస్కర్ల. మా ఊరి పొలిమేర 2 సినిమాలో ఈ భామ నటనకు తెలుగు ప్రజలు ఫిదా అయిపోయారు. డీగ్లామరస్ పాత్రలో ఎంతో అద్భుతంగా నటించి మెప్పించింది. ఈ సినిమా కామాక్షి నటనకుగానూ తాజాగా 14వ దాదా సాహెబ్ ఫాల్కే అవార్డ్ అందుకుంది. పొలిమేర 2 సినిమాలో నటనకుగానూ బెస్ట్ యాక్ట్రెస్ జ్యూరీ అవార్డ్ అందుకుంది. ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేసింది కామాక్షి. అలాగే ఈ సినిమా ఫెస్టివల్ స్క్రీనింగ్ లో సెలక్షన్ కావడం గమనార్హం. కామాక్షి రియాక్ట్ అవుతూ.. "మా ఊరి పొలిమేర 2 లోని నా నటనకు ఉత్తమ నటిగా అవార్డ్ రావడం సంతోషంగా ఉంది. ఈ అవార్డుకు ఎంపిక చేసిన జ్యూరీకి ధన్యవాదాలు. అవార్డులు నటిగా నా బాధ్యతను మరింత పెంచుతాయి. ఈ అవార్డ్ వచ్చిన సందర్భంగా సమహార థియేటరో నాకు నటన నేర్పించిన నా గురువు రత్నశేఖర్, నీజర్ కబి గార్లకు ధన్యవాదాలు. నాకు సపోర్ట్ చేసి ఈ అవార్డ్ రావడానికి



# వార్ వన్ సైడే.. ఆరేండ్ల తర్వాత

## సోలోగా వస్తున్న ఎన్టీఆర్.!

2024లో యంగ్ టైగర్ ఎన్టీఆర్ అభిమానులే కాకుండా ప్రేక్షకులు సైతం ఎదురుచూస్తున్న చిత్రం దేవర. ఎన్టీఆర్ కొరటాల శివ కాంబోలో ఈ సినిమా వస్తుండడంతో ప్రేక్షకులలో భారీ అంచనాలు ఉన్నాయి. జనతా గ్యారేజ్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత ఎన్టీఆర్, కొరటాల శివ కాంబినేషన్‌లో ఈ సినిమా వస్తుండగా.. ఈ చిత్రంలో శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా సైఫ్ అలీఖాన్ విలన్‌గా నటిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా గ్లింప్స్ విడుదల చేయగా ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఇక ఈ సినిమా రెండు భాగాలుగా వస్తున్న విషయం తెలిసిందే. మొదటి పార్ట్ దసరా కానుకగా అక్టోబర్ 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో మూవీ నుంచి సర్‌ప్రైజ్ ప్లాన్ చేసిన విషయం తెలిసిందే. ఎన్టీఆర్ బర్త్ డే (మే 20) కానుకగా ఈ మూవీ నుంచి ఫస్ట్ సింగిల్ లాంచ్ అవ్వనున్నట్లు టాక్. కాగా దీనిపై మేకర్స్ క్లారిటీ ఇవ్వవలసి ఉంది. మరోవైపు ఈ సినిమాతో తారక్ సోలోగా బాక్సాఫీస్ బరిలోకి దిగుతున్నట్లు తెలుస్తుంది. దసరా కానుకగా ఈ మూవీ వస్తుండగా.. దేవరకు పోటీగా చుట్టుపక్కల ఏ మూవీ లేకపోవడం విశేషం. ఇంతకుముందు నాగచైతన్య తండేల్ సినిమా కూడా దసరా బాక్సాఫీస్ బరిలో దిగుతున్నట్లు వార్తలు వచ్చాయి. కానీ మళ్లీ రేసు నుంచి తప్పుకున్నారు. అయితే ఆరేళ్ల తర్వాత తారక్ సోలోగా బాక్సాఫీస్ బరిలోకి దిగుతుండడంతో దేవరకు భారీగా కలెక్షన్స్ వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. తారక్ చివరిగా అరవింద సమేత సినిమాతో సోలోగా బాక్సాఫీస్ ముందుకు వచ్చాడు. 2018లో త్రివిక్రమ్ డైరెక్షన్‌లో వచ్చిన ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకుంది. ఆ తర్వాత 2019 నుంచి 21 వరకు ఎన్టీఆర్ సినిమాలే రిలీజ్ కాలేదు. ఇక తర్వాత 2022లో రామ్ చరణ్‌తో కలిసి ఆర్‌ఆర్‌ఆర్ సినిమా చేశాడు. మళ్లీ 2023లో ఏ సినిమా రిలీజ్ కాలేదు. ఇప్పుడు 2024లో అంటే దాదాపు ఆరేళ్ల తర్వాత ఎన్టీఆర్ సోలోగా వస్తున్నాడు.





# నేడు విడుదలవుతున్న ఆ ఒక్కటీ అడక్కు

అల్లరి నరేశ్ హీరోగా మల్లి అంకం తెరకెక్కించిన చిత్రం 'ఆ ఒక్కటీ అడక్కు' ఫరియా అబ్దుల్లా కథానాయిక. వెన్నెల కిశోర్, వైవా హర్ష తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా మే 3న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అడివి శేష్ అతిథిగా హాజరయ్యారు. 'డైరెక్టర్‌గా మల్లికి ఇది తొలి సినిమా. నేను ఇప్పటివరకు 32మంది దర్శకులతో వర్క్ చేశాను. వాళ్లందరూ రిలీజ్‌కు ముందు ఒత్తిడి గురయ్యేవారు. కానీ, మల్లి మాత్రం నవ్వుతూ ఉన్నారు. అలా ఉండడం చాలా గ్రేట్. నిర్మాత ఖర్చు విషయంలో ఎక్కడా రాజీ పడలేదు. ఫరియా అబ్దుల్లాతో కలిసి పనిచేయడం చాలా ఆనందంగా ఉంది. ఆమె ఉన్నత స్థానాలకు వెళ్లాలి. 'ఆ ఒక్కటీ అడక్కు' సినిమా అందరినీ నవ్విస్తుంది. పెళ్లికాని వాళ్లు, సంబంధాలు వెతుకుతున్న వాళ్లు అందరూ ఈ చిత్రం చూడాలి. పెళ్లి పేరుతో జరుగుతోన్న మోసాలను ఇందులో చూపించాం. మీ అందరూ కూడా తెలుసుకోవాలి. మే3 థియేటర్‌కు వచ్చి సినిమా చూసి ఎంజాయ్ చేయండి' అని అల్లరి నరేశ్ కోరారు. అడివి శేష్ మాట్లాడుతూ..'నరేశ్ నాకు మంచి ఫ్రెండ్. నా మొదటి సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్‌కు ఆయనే గెస్ట్‌గా వచ్చారు. నరేశ్ అంటే నాకు ఇంట్లో వాళ్లతో సమానం. ఫరియా అబ్దుల్లా మంచి అమ్మాయి. ఈ చిత్రబృందంలో చాలామంది నా కెరీర్ ప్రారంభంలో సపోర్ట్ చేశారు. అందుకే ఈ సినిమా నాకూ ప్రత్యేకమైనది. ఈ చిత్రం ప్రేక్షకాదరణ సాధించాలని కోరుకుంటున్నా' అన్నారు.

Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com